


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## దూసుకొస్తున్న మొంథా



బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 5 కి.మీ వేగంతో కదులుతోంది. విశాఖకు దక్షిణ ఆగ్నేయంగా 820 కి.మీ, కాకినాడకు ఆగ్నేయంగా 810కి.మీ దూరంలో తీవ్ర వాయుగుండం ఉన్నట్టు విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాగల 12 గంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని ప్రకటించింది. అర్థరాత్రినుంచీ తీరం వెంబడి గాలుల తీవ్రత పెరిగింది. గంటకు 35నుంచి 55 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయి. సోమవారం గాలుల తీవ్రత 55నుంచి 75 కి.మీ వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. సోమ, మంగళవారాల్లో చాలా జిల్లాలకు ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. తీవ్ర వాయుగుండం తుపానుగా మారిన తర్వాత.. ఉత్తర వాయవ్యదిశగా పయనించి, మరింత బలపడి తీవ్ర తుపానుగా మారి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మచిలీపట్నం– కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరందాటే అవకాశముందని అధికారులు అంచనా. ఇప్పటికే రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో ఒకటో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. విశాఖ వాతావరణ కేంద్రం, భారత వాతావరణ కేంద్రం ఇచ్చిన సమాచారంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది.

తుపాను ప్రభావం దృష్ట్యా జిల్లాలకు టీఆర్–27 క్రింద నిధులు మంజూరు చేశారు. బాధితులను సహాయ శిబిరాలకు తరలించడం, సురక్షితమైన తాగునీరు, ఆహారం, పాల సరఫరా, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలకు అత్యవసర మరమ్మతులు, ఇతర సహాయ కార్యకలాపాలకు నిధులు వినియోగించాల్సి ఉంటుంది.

నేడు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది.


మంగళవారం –శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో అతి భారీనుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మన్యం, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు, మిగిలిన జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

> మొంథా తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై ఉంటుందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో... గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారిక యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతోపాటు ఉన్నతాధికారులంతా అన్ని శాఖల సమన్వయంతో పనిచేసేలా సన్నద్ధం చేశాం. జిల్లాలకు అవసరమైన నిధులు అందుబాటులో ఉంచి... ప్రత్యేక అధికారులను నియమించాం. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించాను. వర్షం తీవ్రతను, తుఫాన్ ప్రభావానికి సంబంధించిన సమాచారాన్ని నేరుగా ప్రజలకు పంపడం ద్వారా ప్రాణ, ఆస్తినష్టం సంభవించకుండా చర్యలు చేపడుతున్నాం. ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి, అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించాను.
>
> -నారా చంద్రబాబు నాయుడు

**24/7 అత్యవసర సహాయ నంబర్లు**

112
1070
1800 425 0101

# ఏపీ.. అలెర్ట్!



- ‘మొంథా’ తుఫాను ఎదుర్కోడానికి యంత్రాంగం సిద్ధంకండి
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- తీరప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి
- రోడ్లు, చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

2

మొంథా తుఫాను రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు, తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీచేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28 ఉదయంనాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా అప్రమత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ధైర్యంగా ఉండండి

- రాష్ట్ర ప్రజలకు హోంమంత్రి అనిత పిలుపు
- సీఎం ఆదేశాల మేరకు.. సర్వసన్నద్ధం
- సాంకేతిక సాయంతో ముప్పును ఎదుర్కొంటాం
- గత అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు
- ప్రాణ, పశు, ఆస్తినష్టం వాటిల్లకుండా అప్రమత్తం
- సోషల్ మీడియా కథనాలను నమ్మవద్దు
- టోల్ నెంబర్లకు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు
- తుపాను సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత

3






## విషాదంపైనా వైసీపీ రాజకీయం!

2

- అవాస్తవ ప్రచారాలను ఖండిస్తూ.. ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్



**యంత్రాంగం అప్రమత్తం: అచ్చెన్న**



**మొంథా తుపానుతో జాగ్రత్త: సవిత**

లోపలి పేజీలలో

చైతన్యరథం




- ‘మొంథా’ తుఫాను ఎదుర్కోడానికి యంత్రాంగం సిద్ధంకండి
- విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరాకు అంతరాయం రానివ్వొద్దు
- తీరప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి
- రోడ్లు, చెరువులు, కాల్వగట్లు కోతకు గురైతే తక్షణ మరమ్మతులు
- అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

# ఏపీ.. అలెర్ట్!



అమరావతి (చైతన్య రథం): మొంథా తుఫాను రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు, తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీచేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28 ఉదయంనాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా అప్రమత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకూ తుఫాను తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామస్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీరప్రాంత జిల్లాలలో మోహరించాయని వెల్లడించిన ముఖ్యమంత్రి... తుఫానుపై ప్రిడెక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**పవర్ సా, జేసీబీలు, క్రేన్లు సిద్ధంచేయండి**

రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీరప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాను రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు.

రహదారులు, చెరువులు, కాలువగట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అయితే తుఫాను రక్షణ చర్యలపై ఇప్పటివరకు 11సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్ధం చేశామని, రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు -పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు.

**సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి**

మరోవైపు పంటనష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ- ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈసారి మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని... ప్రతీ శాఖ, ప్రతీ విభాగం సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు.

# విషాదంపైనా రాజకీయం

- బస్సు ప్రమాదంతో బెల్ట్‌షాపులకు లింకు పెట్టే పన్నాగం
- అవాస్తవ ప్రచారాలను ఖండిస్తూ.. ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్




కర్నూలు (చైతన్య రథం): కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై కొందరు పనిగట్టుకొని చేస్తోన్న దుష్ప్రచారాన్ని ఏపీ ప్రభుత్వం ఖండించింది. వాస్తవాలను విస్మరిస్తూ ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈమేరకు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ‘ఎక్స్’లో పోస్టు పెట్టింది. “బస్సు ప్రమాదం ఘటనపై సాక్షి పత్రికలో, వైకాపా సోషల్ మీడియాలో చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నాం.

రాష్ట్రంలో బెల్ట్‌షాపులు పెరిగి పోయాయని, బస్సు ప్రమాదానికి కారణమైన ద్విచక్ర వాహనదారుడు బెల్ట్ షాపులో మద్యం కొనుగోలు చేసి తాగడం వల్లే ప్రమాదం జరిగిందని చేస్తోన్న ప్రచారం అవాస్తవం. అతడు పెద్దటేకూరు గ్రామంలోని లైసెన్స్ రిటైల్ మద్యం దుకాణంలో రాత్రి 7 గంటలకు ఒకసారి, రాత్రి 8.25కు మరొకసారి మద్యం కొనుగోలు చేసినట్టు సీసీ కెమెరాల ఆధారంగా వెల్లడైంది. ప్రమాదం జరిగింది తెల్లవారుజామున. వాస్తవాలు ఇలాఉండగా తప్పుడు ప్రచారం చేయడం నేరం. ఇలా అవాస్తవాలు ప్రచారం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నాం” అని ప్రభుత్వం హెచ్చరించింది.

# ప్రమాదకరంగా ‘బ్లూ బ్యాచ్’

- అవాస్తవ ప్రచారాలపై చర్యలు తీసుకోండి
- పోలీసులను ఆదేశించిన ఐటీ మంత్రి లోకేష్



అమరావతి (చైతన్య రథం): ఫేక్ ప్రచారాలతో ప్రజలను మభ్యపెడుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తోన్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ పోలీసులను ఆదేశించారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయం చేద్దామనుకుంటున్న ‘బ్లూ బ్యాచ్’ సమాజానికి ప్రమాదకరంగా మారిందని ధ్వజమెత్తారు. పక్క రాష్ట్రంలోని ఓ గురుకుల పాఠశాలలో 2023నాటి పరిస్థితికి సంబంధించిన వీడియోను తాజాగా అరకులో జరిగినట్టు ఒక కథనం రాశారన్నారు. దీన్ని వైకాపా అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇదే వార్త, వీడియోపై రాష్ట్ర ప్రభుత్వం తరపున గతంలో ‘ఫ్యాక్ట్ చెక్’లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినట్టు గుర్తు చేశారు. అయినా మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తరచూ నేరాలకు పాల్పడేవారిని ‘హ్యాబిట్యువల్ అఫెండర్స్’ అంటారని పేర్కొంటూ.. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా? ‘హ్యాబిట్యువల్ అఫెండర్స్’ ముఠానా? అనే అనుమానం కలుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధికోసం కొందరు సాగిస్తోన్న అసత్య ప్రచారాలను ప్రజలెవరూ నమ్మవద్దని ఐటీ మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# కోస్తాపై మొంథా పడగ!

- తుఫాను ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నాం
- సాంకేతిక సాయంతో ముప్పును ఎదుర్కొంటాం
- గత అనుభవాల దృష్ట్యా ముందస్తు చర్యలు చేపట్టాం
- ప్రాణ, పశు, ఆస్తినష్టం వాటిల్లకుండా అప్రమత్తం
- సోషల్ మీడియా కథనాలను నమ్మవద్దు
- ప్రభుత్వ టోల్ నెంబర్లకు ఫోన్‌చేసి వివరాలు తెలుసుకోవచ్చు
- తుపాను సమీక్షలో హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి (చైతన్యరథం): అత్యాధునిక సాంకేతికత, సమాచార సాయంతో 'మొంథా' తుపాను నష్ట నివారణకు ముందస్తు చర్యలను చపట్టినట్టు హోం, విపత్తు నిర్వహణ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఆదివారం తాడేపల్లిలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మొంథా తుపాను నేపథ్యంలో ప్రభుత్వం హైఅలెర్ట్‌గా ఉందన్నారు. గతంలో సంభవించిన తుఫాన్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పటిష్టమైన ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, పశు, ఆస్తినష్టం వాటిల్లకుండా అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గడచిన రెండు రోజులుగా దుబాయ్ నుంచే రాష్ట్ర అధికారులతో పలుమార్లు కాన్ఫరెన్స్‌లు నిర్వహించి అప్రమత్తం చేశారన్నారు. ఇదే అంశంపై గత నాలుగు రోజుల నుండీ రాష్ట్ర ప్రజలను పలు మాధ్యమాల ద్వారా అప్రమత్తం చేస్తున్నామన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా తక్షణ చర్యలు చేపట్టేందుకు అన్ని జిల్లాలకు నోడల్ అధికారులుగా ఐఏఎస్ అధికారులను నియమించినట్టు వెల్లడించారు. 6 ఎన్డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సన్నద్ధం చేశామని, హెలికాప్టర్‌లతో నావెల్ అధికారులను సిద్ధం చేశామన్నారు. అన్నిచోట్లా హెలీపాడ్లను కూడా సిద్ధం చేసినట్టు మంత్రి వెల్లడించారు. అవసరమైతే బెంగళూరు, చెన్నై మరియు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లను తీసుకొచ్చేందుకు ఏర్పాటు చేశామన్నారు. తీరప్రాంతాల్లో 14 బోట్లను సిద్ధం చేసినట్టు చెప్పారు. తుఫాను సందర్భంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో భారీగా గాలులు వీచే అవకాశం ఉన్నందున, ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని రకాల హోర్డింగులను తొలగించాలని ఆదేశించినట్టు చెప్పారు. ఇప్పటికే మంత్రులవారీగా శాఖలపై క్షేత్రస్థాయి అధికారుల వరకు స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నా.. వినియోగించేందుకు జిల్లాలకు శాటిలైట్ ఫోన్లు ఏర్పాటు చేశామన్నారు. విపత్కర పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూనే.. నదులు, సముద్ర తీరాల్లో అన్ని బోటింగ్ కార్యకలాపాలు నిలిపివేయాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం నిషేధించాలని, జిల్లా, మండలాల కంట్రోల్ రూమ్ నెంబర్లు విస్తృతంగా ప్రచారం చేయాన్నారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని, అత్యవసరమైతే తప్ప రెండు రోజులపాటు బయటకు రావొద్దని సూచించారు. ఇళ్లు ప్రమాదకరంగా ఉంటే సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని, ఏ సహాయమైనా.. స్టేట్, జిల్లాల కంట్రోల్ రూమ్‌కు ఇవ్వాలంటూ.. స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101ను ప్రకటించారు. ఇక ఇరిగేషన్ అధికారులు కాలువలు, వాగులకు ఉన్న అడ్డంకులు తొలగించాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలతో పాటు స్కూల్స్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు వినియోగించుకోవాలన్నారు. సహాయ శిబిరాల రూట్ మాప్స్ ముందే చూసుకోవాలని, రిలీఫ్ క్యాంపులో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, సివిల్ సప్లయిస్, మెడికల్, విద్యుత్తు శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి అనిత సూచించారు. తుఫానుకు సంబంధించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను ఎవరూ నమ్మవద్దని, అవసరమైతే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ల టోల్ నెంబర్‌కు ఫోన్ చేసి స్పష్టమైన సమాచారం తెలుసుకోవచ్చని, తక్షణ సహాయం కూడా పొందవచ్చని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, తక్షణ సహాయం అందజేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అధికారుల సూచనలను పాటిస్తూ సహకరించాలని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆమె విజ్ఞప్తి చేశారు. స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సమావేశంలో పాల్గొన్నారు.

## అధికారులంతా అందుబాటులో ఉండాలి: అనగాని



అమరావతి (చైతన్య రథం): మొందా తుపాను దృష్ట్యా రెవెన్యూ అధికారులను మంత్రి అనగాని సత్యప్రసాద్ అప్రమత్తం చేశారు. నాలుగు రోజులపాటు అతి భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికలతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. తుపాను నేపథ్యంలో అంబేద్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా ముందస్తు రక్షణ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ ఆర్ మహేశ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో 90 కి.మీ పరిధిలో సముద్రతీర ప్రాంతం ఉందని, ప్రతి మూడు కిలోమీటర్లకు ఒక వాచ్ పాయింట్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించుతున్నామన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 28, 29 తేదీల్లో జిల్లావ్యాప్తంగా అన్ని విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించినట్లు చెప్పారు.

### అప్రమత్తమైన కాకినాడ యంత్రాంగం

మరోవైపు దూసుకొస్తున్న మొందా తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కాకినాడ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. ఉప్పాడ కొత్తపల్లి మండలంలో తీర ప్రాంత గ్రామాలపై తుపాను తీవ్ర ప్రభావం చూపనున్న నేపథ్యంలో స్థానికులతో అధికారులు సమావేశం నిర్వహించారు. కాకినాడ ఆర్డీవో మధుబాబు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పీడీ చైత్ర వర్షిణి ఆధ్వర్యంలో స్థానిక మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని, బోట్లను సురక్షితంగా ఒడ్డుకు చేర్చాలని కోరారు. మండలంలో 27 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. తీరప్రాంత వాసులను ఆయా పునరావాస కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం క్షేత్రస్థాయిలో తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆర్డీవో మల్లిబాబు అధికారులతో చర్చించారు.

### మన్యం పరిస్థితిని సమీక్షించిన సంధ్యారాణి



మొంథా తుపాను పొంచివున్న నేపథ్యంలో.. మన్యం జిల్లాల పరిస్థితిపై మంత్రి సంధ్యారాణి ప్రత్యేక దృష్టి పెట్టారు. మన్యం జిల్లాల్లో సోమవారం జరిగే గ్రీవెన్స్‌ను రద్దు చేయాలని అధికారులకు సూచించారు. అన్ని మండలాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. జిల్లాల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలే ప్రమాదం ఎక్కువగా ఉన్నందున వైద్యసిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా స్కూళ్లకు సెలవులు ప్రకటించాలని అధికారులకు సూచించారు. వాగులు, వంకలుదాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడే ప్రమాదాలున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, సహాయక చర్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని మంత్రి సంధ్యారాణి ప్రజలకు ధైర్యం చెప్పారు.

## అనుక్షణం అప్రమత్తం

**నష్ట నివారణకు ముందుస్తు చర్యలు - అధికారులకు మంత్రి కొలుసు పిలుపు**



ఏలూరు (చైతన్య రథం): మొంథా తుఫాన్ కారణంగా ఏలూరు జిల్లాలో ఎలాంటి ఆస్థి, ప్రాణనష్టాలు వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల మంత్రి కొలుసు పార్థసారధి జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి, ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్‌లను ఆదేశించారు. మొంథా తుఫాన్ పరిస్థితిపై జిల్లాలో పరిస్థితిని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలపై ఆదివారం కలెక్టర్, ఎస్పీలనుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 28వ తుపాను తీరందాటవచ్చన్న హెచ్చరికల నేపథ్యంలో.. అప్పటి వరకూ అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ముంపు ప్రాంతాలలోని వయో వృద్దులు, గర్భిణీలు, విభిన్న ప్రతిభావంతులు, చిన్నపిల్లలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. తీవ్రమైన గాలులు, భారీ వర్షాలకు హోర్డింగులు, స్థంబాలు నెలకొరిగే అవకాశమున్నందున భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సమస్యలు గుర్తించి తక్షణమే పరిష్కరించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో సహాయ చర్యలు కేంద్రాలు పక్కాగా ఏర్పాటు చేయా లని, జిల్లా, మండల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మెడికల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికార్లు సమన్వయంతో పనిచేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. తుఫాను తీరందాటే సమయంలో ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొలుసు విజ్ఞప్తి చేశారు.

## 'మొంథా'తో జాగ్రత్త

**అధికారులకు బీసీ సంక్షేమ మంత్రి సవిత ఆదేశం**



అమరావతి (చైతన్య రథం): ముంచుకొస్తున్న మొంథా తుఫాన్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి ఎస్ సవిత ఆదేశించారు. ఈమేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ మంగళవారం అర్థరాత్రి తీరం దాటనున్న నేపథ్యంలో వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండాలని, విద్యార్థులతో కలిసి రాత్రి నిద్ర చేయాలని ఆదేశించారు. మారిన వాతావరణం నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలని స్పష్టంచేశారు. బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలుండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. టార్చిలైట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పెద్దమొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలోని పీహెచ్సీ వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని స్పష్టంచేశారు. జిల్లాస్థాయిలో డీబీసీడబ్ల్యూవోలు, రాష్ట్ర స్థాయిలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలత హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సవిత ఆదేశించారు.

చైతన్యరథం

# మొంథా తుఫాన్‌పై యంత్రాంగం అప్రమత్తం

- విద్యుత్, తాగునీటికి అంతరాయం లేకుండా చూడాలి
- తీర ప్రాంత వాసులను పునరావాస కేంద్రాలకు పంపాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశం

మన్యం/పార్వతీపురం(చైతన్యరథం): మొంథా తుఫాన్ జిల్లాపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికార యంత్రాంగాన్ని అప్ర మత్తం చేశారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం జిల్లా కలెక్టర్, ఎస్పీ లు, ఇతర శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. వాయు గుండం 28న ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారు తుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ-ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిం చారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేర వేసి నష్ట నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర ప్రాంతాలకు చేరుకుని జిల్లా ల్లోని తుఫాన్ ప్రభావాన్ని పర్యవేక్షణ చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యాచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖ, ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులను నిర్దేశించా రు. చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య, ఆరోగ్య శాఖ అధికారు లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, నీటి సరఫరా విభాగం అధికారులు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడా లని ఆదేశించారు.



# ప్రజారోగ్యం జాగ్రత్త!

- శాఖల సమన్వయంతో తుపాను ఎదుర్కొందాం
- వ్యాధుల నియంత్రణకు మూడంచెల వ్యూహం
- సంసిద్ధత, ప్రతిస్పందన, చర్యలపై కొత్త విధానాలు
- మంత్రి సత్యకుమార్ ఆదేశాల మేరకు యంత్రాంగం సన్నద్ధం

అమరావతి (చైతన్య రథం): తుపాన్ వంటి ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా ప్రామాణిక నిర్వహణ విధానాలు (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్) రూపొందించింది. తుపాన్ రాకముందు వైద్య సేవలు అందించేందుకు ఎలా సంసిద్ధం కావాలి? వైద్యులు ఎలా స్పందించాలి? వ్యాధులు ప్రబలకుండా, పునరావాస, ఇతర చర్యలు ఎలా తీసుకోవాలన్న దానిపై వైద్య శాఖ సవివరంగా ప్రకటన చేసింది. రాష్ట్రానికి 'మొంథా' ముప్పు పొంచివున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ, జిల్లా, బోధనాసు పత్రుల వరకు సంస్థాగతంగా తీసుకోవాల్సిన చర్యలపై వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. పీహెచ్‌సీల్లో యాంటీ స్నేక్ వీనమ్, ర్యాబిస్ వ్యాక్సిన్లు సిద్ధంగా ఉండాలి. ఆసుపత్రుల్లో అవసరాలకు సరిపడా యాంటీ బయాటిక్ మందులు, యాంటీ స్నేక్ వీనమ్, 100 యాంటీ ర్యాబిస్ డోస్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యాంటీ స్నేక్ వీనమ్‌తోపాటు ఓఆర్ఎస్ ఫ్లూయిడ్స్



సిద్ధం చేసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. తుపాను బాధిత ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణ, అంటువ్యాధులు ప్రబలకుండా, నీరు కలుషితం కాకుండా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయా శాఖలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**రాష్ట్ర నోడల్ ఆఫీసర్‌గా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్**

ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్రంలో తీసుకోవాల్సిన చర్యలపై పర్యవేక్షణ, సమన్వయ అధికారిగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి వ్యవహరిస్తారు. రాష్ట్ర సర్వైలెన్స్ ఆఫీసర్ అధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎపిడమిక్ సెల్ 24 గంటలపాటు పనిచేయాలి. తుపాన్ సమయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విపత్తు నిర్వహణ శాఖ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర సెల్‌లో ఉన్న సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితుల గురించి తెలుసుకుంటూ సదరు శాఖలతో సమన్వయంచేస్తూ బాధితులకు వైద్యసేవలను చేరువ వేయాలి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్‌తో 'డిస్ట్రిక్ట్ ఎపిడమిక్ కంట్రోల్ రూం అనుసంధానం జరగాలి. భారతీయ వాతావరణ శాఖనుంచి వచ్చే తుపాన్ హెచ్చరికలకు అనుగుణంగా ఎపిడమిక్ కేంద్రాల్లో ఉండే వారు తమ పరిధిలోని వారితో సంప్రదిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి.

**వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలి**

ఆసుపత్రుల్లో వైద్యులు, ఇతర పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఆయా ప్రాంతాల్లోని గర్భిణులు, వృద్ధులు, అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కలిగిన వారి వివరాలు సిద్ధం చేసుకోవాలి. తుపాన్‌కు, ప్రసవ అంచనా తేదీకి మధ్య 15రోజుల వ్యవధి కలిగిన గర్భిణుల వివరాలు సిద్ధంచేసుకోవాలి. తుపాన్ హెచ్చరికలకు అనుగుణంగా కనీసం 2 రోజుల ముందు దగ్గర్లోని ఆసుపత్రులకు వీరిని తరలించేలా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలి.

**ప్రతి 50వేల జనాభాకు ఒక ఐడీఎస్పీ అందుబాటులో ఉంచాలి**

ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, పారా మెడికల్, అంబులెన్సుల సిబ్బందిని సమన్వయం చేసుకునేలా వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలి. సీహెచ్‌ఓలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి. మంచినీరు, పారిశుధ్యం, ప్రాథమిక చికిత్సల గురించి వివరించాలి. 'సైక్లోన్ షెల్టర్లలో ఏర్పాటు చేసే వైద్య శిబిరాల్లో ఒక వైద్యుడు, సీనియర్ నర్సు, కనీసం ఇద్దరు సారా మెడికల్ సిబ్బంది ఉండాలి. 108, 104, 102 అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంధన సమస్య తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి. తుపాన్ బాధిత ప్రాంతాల్లోని వారిని అవసరాలకు తగ్గట్లు సమీపంలోని సీహెచ్సీ వంటి ఆసుపత్రులకు తరలించేందుకు వీటిని సిద్ధం చేయాలి.

**వైద్య సేవలు వెంటనే అందించేలా సిద్ధంగా ఉండాలి**

తుపాన్ సమయంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలి. బాధిత ప్రాంతాలను గుర్తించి రోగులకు వైద్య సేవలు అందించాలి. సైక్లోన్ షెల్టర్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. ప్రతి 6 గంటలకు క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షిస్తూ వచ్చిన వివరాలకు అనుగుణంగా వైద్యసేవలు కొనసాగాలి. వరదలు సంభవించే ప్రాంతాల్లో బోటు క్లినిక్కులను సైతం సిద్ధంచేయాలి. మత్స్యశాఖతో సంప్రదించి ఇందుకు సంబంధించిన ఏర్పాటు చేసుకోవాలి. తుఫాన్ కారణంగా నీరు కలుషితమయ్యే అవకాశాలున్నందున క్లోరిన్ మాత్రలు, బ్లీచింగ్ పౌడరును స్థానికులకు అందించాలి. పంచాయతీ, గ్రామీణ నీటి పారుదల శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియ జరగాలి. విద్యుత్తు సరఫరాకు అవరోధం ఏర్పడితే వెంటనే ఆసుపత్రుల్లో జనరేటర్ వినియోగించేలా ముందస్తు చర్యలుండాలి. కనీసం 3 రోజులపాటు జనరేటర్ వినియోగానికి తగ్గట్లు ఇంధనం నిల్వలో ఉండాలి. ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ప్రతి స్పందన)లు సిద్ధంగా ఉండాలి. జిల్లా కేంద్రం మంచి వచ్చే అదేశాలకు అనుగుణంగా అవసరమైన ప్రాంతాలకు ఈ టీంలు వెళ్లాలి. డయేరియావంటి వ్యాధులు వ్యాపించెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ జారీ చేసిన ఆదేశాలలో పేర్కొన్నారు.

# తుపాను హెచ్చరికలతో విశాఖ అప్రమత్తం

- విద్యాసంస్థలకు రెండురోజులు సెలవులు
- నేడు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమం రద్దు
- కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్ల ఏర్పాటు
- ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలి
- జిల్లా కలెక్టర్ హరేందిరప్రసాద్

విశాఖపట్టణం (చైతన్యరథం): మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో 27, 28, 29 తేదీలలో జిల్లాలో భారీ వర్షాలు, పెను గాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని జిల్లా కలెక్టర్ హరేందిరప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు ప్రయాణాలు రద్దు చేసుకోవాలని అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. గాలులు వీచే సమయంలో చెట్ల కింద హోర్డింగ్‌ల సమీపంలో ప్రజలు నిలబడరాదని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని, వేటకు వెళ్లిన వారు తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి పంటలు నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పల్లపు ప్రాంతాల్లో, కొండ వాలు ప్రాంతాలలో, నది ఒడ్డున నివసించే వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. సముద్రంలో అలల ఉధృతి ఎక్కువగా ఉంటుందని, బీచ్‌లలో స్నానాలకు దిగవద్దని కోరారు.

**పీజీఆర్ఎస్ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు**

మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో సోమవారం కలె క్టరేట్‌లో జరగాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు తెలిపారు.

**విద్యా సంస్థలకు సెలవు**

మొంథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో అన్ని ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలకు, అంగన్ వాడీలకు 27, 28 తేదీలలో సెలవులు జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ సెలవులు ప్రకటించారు.

**కంట్రోల్ రూమ్ నెంబర్లు**

తుఫాన్ హెచ్చరికలు నేపథ్యంలో జిల్లాలో వర్షాలు, గాలులు ఇతర ఏవైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 0891- 2590102, 0891- 2590100 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలపాలని సూచించారు.



చైతన్యరథం

# తుఫాన్‌పై జిల్లాల్లో అప్రమత్తం

- విద్యాసంస్థలకు సెలవుల ప్రకటన
- మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు
- కంట్రోల్ విభాగాలు, హెల్ప్‌లైన్ నెంబర్ల ఏర్పాటు
- అధికార యంత్రాంగానికి కలెక్టర్ల ఆదేశాలు
- ముందస్తు చర్యలకు సన్నద్ధతపై సూచనలు

మచిలీపట్నం/తిరుపతి/నెల్లూరు/విజయనగరం(చైతన్యరథం): మొంతా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అధికార యంత్రాంగానికి హెచ్చరికలు జారీ చేశారు. ముందస్తు చర్యలకు సన్నద్ధతపై సూచనలు చేశారు. ప్రజలను అప్రమత్తం చేస్తూ తీసుకోవాల్సిన ఏర్పాట్లపై ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించారు. కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేసి హెల్ప్‌లైన్ నెంబర్లను ఏర్పాటు చేశారు.

### మచిలీపట్నం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్



మచిలీపట్నం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ముందస్తు ఏర్పాట్లపై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. తుఫాన్‌కు, వరదలకు చాలా తేడా ఉందనే విషయం అధికారులందరూ గమనించాలన్నారు. వరదలకు కేవలం కృష్ణా నది పరివాహక ప్రాంతాలు, లోతట్టు గ్రామాలపై దృష్టి పెడతారు..అదే తుఫాన్ వస్తే జిల్లా అంతా ప్రభా వం చూపుతుందని, అన్ని గ్రామాల్లోనూ బీభత్సమైన వర్షం కురవ డంతో పాటు తీవ్రమైన ఈదురుగాలులు వీస్తాయన్నారు. మొంథా ఈ నెల 27 నుంచి 29 వరకు జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో తుఫాను హెచ్చరికలపై దండోరా వేయించి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. నిత్యావసర సరుకులు చౌక దుకాణాలకు ఆదివారం సాయంత్రం లోగా పూర్తిగా చేరవే యాలన్నారు.

### కంట్రోల్ విభాగాలు, మండల స్థాయిలో ప్రత్యేకారులు

మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో కలెక్టరేట్‌తో సహా డివిజ న్ మండల కేంద్రాల్లో కంట్రోల్ విభాగాలను ఏర్పాటు చేశారు. కలెక్టర్ వారి కార్యాలయంలో 08672 252572, మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయంలో 08672 252486, గుడివాడ ఆర్టీవో కార్యాలయంలో 08674 243693, ఉయ్యూరు ఆర్డీవో కార్యాల యంలో 08676 232589 ఫోన్ నెంబర్లతో కంట్రోల్ విభాగాలు నిరంతరం పనిచేస్తాయి. అన్ని మండల తహసీల్దార్ కార్యాలయా ల్లో కూడా కంట్రోల్ విభాగాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. జిల్లా ప్రజలు ఎవరైనా సరే తుఫాను సంబంధిత సమా చారం తెలుసుకోవచ్చని, సహాయక చర్యలకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో మండల స్థాయిలో మొంథా తుఫాను పరిస్థితులను అంచనా వేస్తూ ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్త చర్యల పర్యవేక్షణ కోసం మండలాలకు తుఫాన్ ప్రత్యేక అధికారులను నియమించారు.

### తిరుపతి కలెక్టర్ సూచనలు



తుఫాన్ నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. ఆదివారం సాయంత్రం గూడూరు డివిజన్, వాకాడు మండలం, బాలిరెడ్డి పాలెం వద్ద గతంలో దెబ్బతిన్న కట్ట మరమ్మతు పనులను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, ఇంజనీరింగ్ శాఖలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. తుఫాన్ కారణంగా ఎక్కడైనా చెట్లు, విద్యుత్ తీగలు లేదా ఇళ్లపై నష్టం జరిగితే వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లాలో నాయు డుపేట, శ్రీకాళహస్తిలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచా మని, అలాగే మరో బృందాన్ని కూడా గూడూరులో ఉంచడం జరుగుతుందన్నారు.

### నెల్లూరులో విద్యాసంస్థలకు సెలవులు



బంగాళాఖాతంలో ఏర్పడుతున్న 'మొంథా' తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నెల్లూరు జిల్లాలో ఈ సోమవారం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని ఆదేశించారు.

### విజయనగరం కలెక్టర్ సమీక్ష



మొంథా తుఫానును ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి చెప్పారు. ఆయన ఆదివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తుఫాను కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. తుఫాను జాగ్రత్తలపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ప్రస్తుత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం కళింగపట్నం-మచిలీపట్టణం మధ్య కాకినాడ సమీపంలో తుఫాను తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు 27 నుంచి 29 వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. వీలైనంతవరకు పంట నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశా మని, ఇప్పటికే మత్స్యకారులంతా ఒడ్డుకు చేరుకున్నారన్న సమాచా రం వచ్చిందని కలెక్టర్ వివరించారు.

### మన్యం జిల్లా కలెక్టర్ సమీక్ష



మొంథా తుఫాను నేపథ్యంలో జిల్లాలో మోస్తరు నుండి భారీ వర్ష వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వ్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు జరగరాదని, ఇందుకోసం ముందుగా గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా అధికారులకు శాఖల వారీగా విధులను కేటాయించడం జరిగిందని, అధికారులకు అప్పగించిన బాధ్యతలను తూ.చ పాటించాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ఈ మేరకు ఆదివారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం నుంచి జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున లోతట్టు, నదీ పరీవాహక ప్రాంతాల్లోని ప్రజలను దండోరా, మైక్ ద్వారా ప్రచా రం చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు స్నానాలు చేయడం, బట్టలు ఉతకడం, పశువులను కడగడం, ఇసుకను తవ్వడం వంటి పనులు చేపట్టరాదని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి పంట నష్టం జరగకుండా చూడాలని, పంట కాలువలు, గట్లు తెగిపోకుండా ఇసుక బస్తా లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజ లను అప్రమత్తం చేయడం, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అన్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో నదులు, వాగులు, వంకలు, చెరువులను ఎవరూ దాటకుండా, దిగకుండా సూచ నలు చేయాలని తెలిపారు. శిథిలావస్థలోని భవనాలు, పాఠశా లల్లో ఎవరూ లేకుండా చూసుకోవాలని, విద్యార్థులు ఆరు బయట తిరగకుండా ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల పట్ల విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ నిత్యం అందు బాటులో ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, వైద్య ఆరోగ్యం పట్ల ఆయా శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశామని చెప్పారు. ప్రజలు సమాచారం పొందడం, తీసుకోవడం చేయవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

## సెల్ టవర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలి

- కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె బాలాజీ
- చల్లపల్లిలో బిఎస్ఎన్ఎల్, జియో టవర్లను పరిశీలన

చల్లపల్లి (చైతన్య రథం): రాష్ట్రానికి మొంథా తుపాను పొంచివున్న నేపథ్యంలో.. సమాచార వ్యవస్థకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక జాగ్రత్త వహించాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావంతో జిల్లాలో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, సమాచార వ్యవస్థకు సంబంధించిన సెల్ టవర్ల సక్రమ నిర్వహణకు అవసరమైన పవర్ బ్యాక్‌అప్, జనరేటర్లు, డీజిల్ ఇంధనం సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఆదివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చల్లపల్లి మండలంలోని రామానగరం, చల్లపల్లిలో బిఎస్ఎన్ఎల్, జియో టవర్లను పరిశీలించారు. రామానగరంలోని బిఎస్ఎన్ఎల్ ఎక్స్చేంజిలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్‌ను సందర్శించి కండిషన్‌ను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బ్యాటరీ పవర్ బ్యాకప్ గురించి ఆరా తీసి, అది ఎంత సమయం వస్తుందని, అదేవిధంగా జనరేటర్ సక్రమంగానే పనిచేస్తుందా? అవసరమైన డీజిల్ ఇంధనాన్ని సిద్ధంగా ఉంచుకున్నారా? అని వివరాలు అడిగారు. బ్యాటరీ పవర్ బ్యాక్‌అప్ ఆరు గంటల వస్తుందని, జనరేటర్ కండిషన్‌లోనే ఉందని చెబుతూ.. ప్రస్తుతం 150 లీటర్ల డీజిల్ ఇంధనాన్ని సిద్ధంగా ఉంచుకున్నట్టు సాంకేతిక సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. చల్లపల్లి డివిజన్లో బిఎస్ఎన్ఎల్‌తోపాటు నాన్ బిఎస్ఎన్ఎల్ టవర్లు కలిపి మొత్తం 26 ఉన్నాయని తెలిపారు. ఈక్రమంలో జిల్లా కలెక్టర్ జనరేటర్ పనితీరును పరిశీలించారు. కండిషన్ బాగానే ఉందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగానే మరింత డీజిల్ ఇంధనాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం చల్లపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశమై చల్లపల్లి డివిజన్‌లో సెల్ టవర్ల నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. చల్లపల్లి మండల ప్రత్యేక అధికారి, జడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్‌కుమార్, చల్లపల్లి బిఎస్ఎన్ఎల్ జేఈ బి వెంకటరమణ తదితరు కలెక్టర్‌వెంట ఉన్నారు.

## ప్రతీఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

- అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలి
- తుఫాను నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి
- జిల్లా ప్రత్యేక అధికారి పటన్‌శెట్టి రవిసుభాష్

విజయనగరం (చైతన్య రథం): తుఫానువల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా చూడాలని జిల్లా తుఫాను ప్రత్యేక అధికారి రవిసుభాష్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాను ఈనెల 28న తీరం దాటనున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమును సందర్శించి, వివిధ శాఖల తుఫాను సన్నద్ధతపై సమీక్షించారు. తుఫానును ఎదుర్కొనడానికి తీసుకున్న ముందస్తు చర్యలను జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్‌రెడ్డి, ఎస్పీ ఏఆర్ దామోదర్ ఇతర అధికారులు వివరించారు.

తుఫానును ఎదుర్కోవడంలో ఎటువంటి నిర్లిప్తత చూపించకూడదని, ముంపు ప్రాంతాలను గుర్తించి సురక్షితంకాని ఇళ్లలోని ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని ప్రత్యేకాధికారి సూచించారు. ప్రసవానికి దగ్గరగావున్న గర్భిణీ స్త్రీలను ముందుగానే ఆసుపత్రికి తరలించాలని సూచించారు. అన్నిరకాల ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని, మానవ పశు ప్రాణనష్టం ఏదీ జరగకూడదని స్పష్టం చేశారు. కెమికల్ ఫ్యాక్టరీలు, మందుల ఫ్యాక్టరీల్లో తగిన జాగ్రత్తలను తీసుకొనేందుకు వారితో సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సెల్‌ఫోన్ టవర్లు వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల అధికారులు తప్పనిసరిగా మండలాల్లోనే ఉండాలని ఆదేశించారు. ప్రత్యేక శిబిరాలలో వంట, పాలు ఇతర అవసరాలు సిద్ధం చేయాలని సూచించారు. రైతులు పొలాల్లో నీరు నిలవకుండా చూసుకుని, పంటనష్టం తగ్గించాలన్నారు.

అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలని, వర్షాల తర్వాత పారిశుద్ధ్యం సవాలుగా మారుతుందని, వ్యాధులు ప్రబలకుండా చూడటానికి సిబ్బందిని సంసిద్ధం చేయాలని కోరారు. మత్స్యకారుల వలలు బోట్లు, చేనేత మగ్గాలువంటి ఆస్తులకు నష్టం జరగకుండా అధికారులు దృష్టి సారించాలన్నారు. 24/7 కంట్రోల్ రూమ్ పనిచేయాలని ఆదేశించారు. రాబోయే మూడు రోజులు ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, సెల్‌ఫోన్ ఆపరేటర్లు విద్యుత్ సరఫరా వ్యవస్థ సహా అన్ని కీలక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్ సిబ్బంది దేనికైనా సిద్ధంగా ఉండాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రవి సుభాష్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ ఎస్ శ్రీనివాసమూర్తి, సిపిఓ పి బాలాజీ, డిపిఎం రాజేశ్వరి, కెఆర్ఆర్‌సి ఎస్‌డిసి మురళి, ఆర్‌డిఓ డి కీర్తి, ఇతర అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- పునర్నిర్మాణంతో పురాతన గుడులకు పూర్వవైభవం
- కొండల్లో, అడవుల్లో ఉన్న వాటిని కాపాడుకుంటున్నాం
- ప్రతి గుడికి నైవేద్యం కోసం రూ.10 వేలు
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరి రక్షణకు చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనుముసముద్రంపేట మండలం కావలి యడవల్లి గ్రామంలో కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తొలుత రూ.51 లక్షల జల్‌జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. రూ.31 లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం భక్తులతో కలసి రూ.1.50 కోట్లతో కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పా రు. రాష్ట్రంలో ప్రభుత్వం దృష్టిలో సుమారు 27 వేల ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయంలో కూడా భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.

### గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి నిధులు

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఒక్కొక్క ఆలయానికి రూ.5 లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ. 3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 59 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ.10 వేలు ఆలయ అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు. టీటీడీ శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతు న్నట్లు చెప్పారు.

### అడవుల్లో, కొండలో ఆలయాలను సంరక్షిస్తున్నాం

అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కూడా కాపాడుకో వాలని లక్ష్యంతో ఆ ఆలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీశైలం అడవుల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కమలాపురం నియోజక వర్గంలోని పుష్పగిరి వద్ద పెన్నా నది ఒడ్డున ఉన్న ఎంతో విశిష్టత గల శివ కేశవుల ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. కొండల్లో ఇప్పటివరకు చెంచులు, గిరిజనులు ఆలయా లను కాపాడుకుంటూ వచ్చారని, ఇకనుంచి ప్రభుత్వమే ఆ ఆల యాల బాధ్యతను కూడా తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నకిలీ మద్యానికి యాప్‌తో చెక్

- ఏపీ ఎక్సైజ్ సురక్షాను వినియోగించాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి



శ్రీకాకుళం (చైతన్యరథం): రాష్ట్రంలో నాణ్యమైన మద్యాన్ని మాత్రమే సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు స్పష్టం చేశారు. గరివిడిలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 'జే బ్రాండ్స్' పేరుతో నాసిరకం మద్యాన్ని అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఈ దుస్థితి ని మార్చేందుకు నకిలీ మద్యం అమ్మకాలను పూర్తిగా అరికట్టేం దుకు తమ ప్రభుత్వం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' పేరుతో ఒక మొబైల్ యాప్‌ను రూపొందించిందని తెలిపారు. మద్యం కొనుగోలు చేసే వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలని సూచించారు. ఈ యాప్‌లో కొనుగోలు చేస్తున్న మద్యం అసలుదా, నకిలీదా అనేది నిర్ధారణ అవుతుంది. మద్యం తయారీ కంపెనీ పేరు, తయారీ తేదీ, బ్యాచ్ నంబర్, అమ్మకం ధర పూర్తి వివరాలతో ఉంటుందని తెలిపారు.

# శవాల మీద వైసీపీ రాజకీయం

- రాబందుల్లా వ్యవహరిస్తున్నారు
- నీలి మీడియాలో విషప్రచారం
- నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ధ్వజం



నంద్యాల(చైతన్యరథం): కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై అందరూ బాధలో ఉంటే వైసీపీ, సాక్షి మీడియా శవాల మీద రాజ కీయం చేస్తోందని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి మండిపడ్డారు. శవాల మీద వాలే రాబందుల మాదిరి వైసీపీ, సాక్షి మీడియా వ్యవహరిస్తోంది.

సత్యమేవ జయతే అనే పేరు పెట్టుకుని అసత్య కథనాలు పుట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. కల్తీ మద్యం తాగిన బైకర్ వల్లే బస్సు ప్రమాదం జరిగిందని అసత్య కథనాలతో విషప్రచారం చేస్తున్నారన్నారు. సాక్షి మీడియాలో అసత్య వార్తలతో ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తున్నారని మండిపడ్డారు రాజకీయం లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే అసత్య ప్రచారాలు చేయడం వల్లే వైసీపీకి 11 సీట్లతో బుద్ధి చెప్పారని..వారి బుద్ధి ఇక మారదన్నారు. లైసెన్స్‌డ్ వైన్ షాప్ నుంచి మద్యం కొనుగోళ్లు చేశారని విచా రణలో తేలింది. ఇంకా బస్సు ప్రమాద ఘటన బాధ నుంచి తేరు కోకముందే శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

ఇలాంటి బాధాకర సంఘటనల నుంచి కూడా రాజకీయం చేసే స్థాయికి జగన్, ఆయన కుటుంబం దిగజారిపోయింది. విలువల్లేని రాజకీయం చేయడం సరికాదని హితవుపలికారు.

# ఫేక్ ప్రచారాలకు కేరాఫ్ వైసీపీ

- విషాదాన్ని రాజకీయం చేయడం వారి నైజం
- లైసెన్స్ షాపులోనే శివశంకర్ మద్యం కొనుగోలు
- సీసీ ఫుటేజ్‌లో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి
- బెల్టుషాపులో మద్యం అంటూ సాక్షి ఫేక్ ప్రచారం
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్




మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ పార్టీ పూర్తిగా ఫేక్ ప్రచారాల కు కేరాఫ్‌గా మారిందని.. అబద్ధాలను నిజాలుగా చూపించి, వాస్తవాలను దాచిపెట్టడం వైసీపీకి నిత్యకృత్యంగా మారిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మండిపడ్డారు. ఆదివారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్నూలు జిల్లా పెద్ద టేకూరు సమీపంలో జరిగిన దుర్ఘటనలో 19 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుం బాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయం అందేలా చర్యలు ప్రారంభమయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ ప్రమాద సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టే విధంగా ఆదేశించారు. కానీ ఈ ఘటనను రాజకీయంగా వాడుకుంటూ ఫేక్ ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం వైసీపీ చేస్తున్న తీరు అత్యంత దురదృష్టకరం. వాస్తవాలను పూర్తిగా విస్మ రించి, సాక్షి వంటి వైసీపీ అనుబంధ మీడియా సంస్థలు బెల్ట్ షాప్‌లో మద్యం తాగి ప్రమాదం అనే అబద్ధపు కథనాలు ప్రచారం చేయడం బాధాకరమని మండిపడ్డారు.

### బెల్ట్ షాపులో కాదు.. ప్రభుత్వ లైసెన్స్‌డ్ షాపులోనే..

ప్రమాదానికి కారణమైన వ్యక్తి శివశంకర్ రాత్రి 7 గంటలకు, 8:20 గంటలకు పెద్దటేకూరులోని లైసెన్స్ రేణుక ఎల్లమ్మ వైన్స్ షాప్‌లో మద్యం కొనుగోలు చేశాడు. ఈ విషయానికి సంబంధిం చిన సీసీ కెమెరా ఫుటేజ్ కూడా అందుబాటులో ఉంది. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన లైసెన్స్ షాప్ ద్వారానే ఆ మద్యం అమ్ముడైంది. అది కల్తీ మద్యం కాదు..ఇది ఎక్సైజ్ శాఖ అధికారులే తేల్చారు. అయినప్పటికీ వైసీపీ నేతలు బెల్ట్ షాప్‌లు, కల్తీ మద్యం పేరుతో అబద్ధపు కథనాలు ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని మండిపడ్డారు.

### ఫేక్ ప్రచారాలు చేయడం వైసీపీకి అలవాటు

విషాద ఘటనలను రాజకీయ లాభం కోసం వాడుకోవడం వైసీపీకి అలవాటుగా మారిపోయింది. తండ్రి వైఎస్ ప్రమాదం నుంచి వివేకా హత్య దాకా, అమరావతిపై చేసిన తప్పుడు ప్రచా రం నుంచి "పింక్ డైమండ్" కల్పిత కథల దాకా అంతా అబద్ధ ప్రచారాలే వైసీపీ రాజకీయాల మూలం. ఈ ఘటనలో ప్రభుత్వం పారదర్శకంగా, వేగంగా స్పందించింది. బాధితులకు మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, పునరావాస చర్యలు కూడా ప్రారంభమయ్యాయి. అయినా కూడా వైసీపీ సైకో సోషల్ మీడి యా బృందం అబద్ధాల ఆధారంగా ప్రచారం చేస్తూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న సురక్ష యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్ ట్రాక్ చేయగలుగుతున్న విధానం ఈ ప్రభుత్వం ప్రజల ప్రాణ భద్రత పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనం. కానీ గతంలో వైసీపీ పాలనలో కల్తీ మద్యం వల్ల 30,000 మంది ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈరోజు ఫేక్ ప్రచారం చేసే నాయకులు ఎక్కడ ఉన్నారు? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటనలపై అబద్ధపు ప్రచారం చేయడం, రాజకీయ లాభం కోసం ప్రజల ప్రాణాలను వాడుకోవడం ఎప్పటికీ సమంజసం కాదని స్పష్టం చేశారు. అలాగే ఫేక్ ప్రచారాలను నమ్మొద్దని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా నిజం ఎప్పుడూ వెలుగు లోనే ఉంటుందని హితవుపలికారు.

# బాంగ్లా చెరలోని భారత మత్స్యకారులకు విముక్తి!

**కేంద్రమంత్రి జై శంకర్ ద్వారా ప్రయత్నాలు : ఎంపీ కలిశెట్టి, సీఎం చంద్రబాబు అమెరికా పర్యటన విజయవంతమయింది వెల్లడి**



విజయనగరం, (చైతన్యరథం): ఇటీవల నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన 9 మంది మత్స్యకారులు బోటింగ్ ద్వారా చేపల వేటకు వెళ్లి తెలియక బంగ్లాదేశ్ సముద్ర జలాల్లోకి ప్రవేశించడంతో అక్కడ కోస్ట్ గార్డ్స్ అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌లో బందీలుగా ఉన్న 9 మంది మత్స్యకారులను స్వదేశానికి తీసుకొచ్చే విధంగా కేంద్రం వెంటనే బంగ్లాదేశ్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్‌కు మెయిల్ ద్వారా వినతిపత్రం పంపానని విజయనగరం ఎంపీ కలిసిశెట్టి అప్పలనాయుడు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు యూఎస్ పర్యటన విజయవంతమయిందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాబోతున్నాయన్నారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీలో జరిగే పారిశ్రామిక సదస్సు పెట్టబడులు తెచ్చేందుకు వాటికి సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకునేందుకు వేదిక అవుతుందన్నారు. యువనేత, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో పర్యటించి పెట్టుబడులకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. అమరావతి, విశాఖపట్నం ఒకే విధంగా అభివృద్ధి చెందాలని సీఎం ఆలోచన చేస్తున్నారన్నారు. గత జగన్ పాలనలో ఉన్న సంస్థలు తరలి వెళ్ళిపోయాయన్నారు. లులు గ్రూప్, అమర్ రాజా బ్యాటరీస్ లాంటి సంస్థలు రాష్ట్రం వదిలి పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. జగన్ హయాంలో రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. జగన్ ఐదేళ్లు పెట్టుబడులు తీసుకొచ్చిన పరిస్థితి లేదు.జగన్ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. జగన్ పాలన, కూటమి పాలనపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జగన్ హయంలో అప్పదాలు, పచ్చళ్లకు ఒప్పందాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): తన పుట్టిన రోజు ఆడంబరంగా కాకుండా పదిమందికి స్ఫూర్తిగా నిలిచేలా సేవా కార్యక్రమాలు చేపట్టామని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఆ దిశగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన నాయకులను ఆయన అభినందించారు. ఎమ్మెల్యే పదవి హోదా కాదని ఇది ఒక బాధ్యత అని ఆయన అన్నారు. తిలక్ రోడ్డులోని తన నివాసం వద్ద ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భవాని చారిటబుల్ ట్రస్ట్ (బీసీటీ) తరపున 11 మందికి విద్య, వైద్యం నిమిత్తం రూ. 70 వేలు, ముగ్గురు చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి 4 వీల్ చైర్లు బహూకరించారు. 36 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నగర టీడీపీ ఆధ్వర్యంలో 1,000 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ టీడీపీ, జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఒకే అజెండాతో పని చేస్తున్నాయని, భవిష్యత్తులో కూడా ప్రజలు ఆశీర్వదించాలి ఆయన కోరారు. తమ కుటుంబం మీద ఆదరాభిమానంతో నాలుగు పర్యాయలుగా ప్రజలు పదవులు కట్టబెడుతున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో తమ ఇంట్లో మేయరు, ఎమ్మెల్సీ, ఇద్దరు ఎమ్మెల్యేలు వచ్చారని ఆయన పేర్కొన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా 43, 44 డివిజన్ల ప్రజలకు ఉపయోగపడేలా మల్లికార్జున నగర్లో రూ. 10 లక్షల వ్యయంతో రూపొందించిన పార్కును కూడా నేడు ప్రారంభించుకుంటున్నామని ఆయన చెప్పారు. ఇంత వరకు రాజమండ్రి సిటీ నియోజక వర్గంలో రూ. 3 కోట్ల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు, అభిమానులు, అధికారులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# అరకులో జీఎస్టీ సంస్కరణలపై ప్రచారం

**కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారివంతల నాగేశ్వరావు తదితరులు**

అరకు, (చైతన్యరథం): అరకు నియోజకవర్గ దుంబ్రిగూడ మండలం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ తెలుగుదేశం మండల మహిళా అధ్యక్షురాలు చెడ్డ లక్ష్మిఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరకు పార్లమెంట్ కోశాధికారివంతల నాగేశ్వరావు, దుంబ్రిగూడమండల మాజీ ఎంపీపీ కొర్ర ధన్నే రావు టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి తెలుగు రైతు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కూడా భూషణం, అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు అంటిపర్తి బుజ్జిబాబు జనసేన జిల్లా కార్యదర్శి కోనేడి లక్ష్మణ్, మండల యూత్ అధ్యక్షుడు కుర్రనాగరాజు అనంతగిరి సూపర్ ఎంపీటీసీ దొన్ను, మండల టీడీపీ క్లస్టర్ బూత్ ఇన్చార్జి రాజకుమార్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గొల్లూరి ప్రసాద్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి కినుగుడి సురేష్ జనసేన యూత్ లీడర్ బాలాజీ గుంటసీమ తెలుగుదేశం పార్టీ పంచాయతీ అధ్యక్షులు జక్కయ్య సాగర పంచాయతీ తెలుగుదేశం సీనియర్ నాయకుడు తడబారికి గోవర్ధన్ మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పవన్ కుమార్ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుపాను బాధితులకు అందుబాటులో ఉండండి

**ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి ఎమ్మెల్యే ముప్పిడి పిలుపు**

కొవ్వూరు, (చైతన్యరథం): కొవ్వూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, సూరపని చిన్ని, ముత్యాలరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు కోతల సీజన్‌లో తీవ్రంగా నష్టపోకుండా ఉండేందుకు, పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే బయటకు పంపించేందుకు సంబంధిత అధికారులకు సూచించానన్నారు. ప్రజల భద్రత కోసం అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. సెలవులు తీసుకోకుండా ప్రజలకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా, గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయివరకు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు.



# నెల్లూరులో నవంబర్ 6, 7, 8 తేదీల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవం

**బ్రోచర్ ఆవిష్కరించిన నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి**

**వైభవంగా భూమి పూజ, గుంజ ప్రతిష్ట, కార్యక్రమ వివరాలు వెల్లడించిన వేమిరెడ్డి దంపతులు**





నెల్లూరు, (చైతన్యరథం): వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా వైభవోపేతంగా జరిగే కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి అంకురార్పణ కార్యక్రమం ఘనంగా జరిగింది. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఆదివారం ఉదయం వీఆర్సీ మైదానంలో గుంజ ప్రతిష్టాపన, బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విపిఆర్ దంపతులు భూమి పూజ చేశారు. అనంతరం గుంజను ప్రతిష్టించి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం కార్తీక మాస లక్ష దీపోత్సవ కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఏడాది వీఆర్సీ మైదానంలో నవంబర్ 6, 7, 8 తేదీల్లో కార్తీకమాస లక్ష దీపోత్సవ కార్యక్రమం నిర్వహించనునట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలుగావీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది పదో సంవత్సరం పూర్తి చేసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్తీక మాసం అంటేనే హిందూ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసమని, శివుడికి, మహావిష్ణువుకు అత్యంత ఇష్ట మన్నారు. కార్తీక మాసం ఫలాలను ప్రజలందరికీ చేర్చాలనే మంచి ఉద్దేశంతో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లా ప్రజలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 6వ తేదీ ఉదయం గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభమవుతుందని, అదే రోజు సాయంత్రం ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం ఉంటుందన్నారు. 2 వ రోజు శ్రీ సచ్చిదానంద సరస్వతి మాహా స్వామి వారి అనుగ్రహ భాషణం, 3 వ రోజు శ్రీ రామానంద భారతి స్వాముల వారి అనుగ్రహ భాషణంతో పాటు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. కార్తీక మాస లక్ష దీపోత్సవంలో ఏటా ఒక శివాలయము, ఒక మహావిష్ణువు ఆలయ నమూనాలు ఏర్పాటు జరుగుతుందన్నారు. ఈ ఏడాది ద్వారకాలో వెలసిన నాగేశ్వర జ్యోతిర్లింగ ఆలయ నమూనాను, అలాగే పండరీనాథ్ ఆలయ నమూనాను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. భక్తులు ఒక ఆధ్యాత్మిక సంతృప్తితో ఇక్కడ కార్తీక దీపాలు వెలిగించి స్వామివార్లను దర్శనం చేసుకుని వెళ్లాలన్నదే తమ ఆకాంక్ష అని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భగవంతుడి ఆశీస్సులు అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్తీకమాస లక్ష దీపోత్సవ నిర్వాహకులు భాస్కర్ శర్మ, ప్రభాకర్ రావు, సునీల్ కుమార్, విజయ సారధి, టీడీపీ నాయకులు వంశీ కృష్ణారెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, గుడి హరి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా సంక్షోభాన్ని సమన్వయంతో ఎదుర్కోవాలి

## అధికారులతో అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే వెంకటరాజు పిలుపు

గోపాలపురం, (చైతన్యరథం): నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదివారం మొంథా తుపాను నేపథ్యంలో అత్యవసరంగా వివిధ శాఖల అధికారులతో, ప్రజాప్రతినిధులతో, కూటమి శ్రేణులతో కాల్ కాన్ఫరెన్స్ ర్వహించారు. ఈ సమావేశంలో ఎంఆర్ఓలు, వీఆర్ఓలు, ఎండీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ ఏఈలు, లైన్‌మెన్‌లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, గ్రామ అధ్యక్షులు, ప్రభుత్వ సిబ్బంది, తదితరులు మొత్తం సుమారు 9,000 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల భద్రత మనకు అత్యంత ప్రాధాన్యం. ప్రకృతి విపత్తులను సమన్వయపూర్వకంగా, సకాలంలో చర్యలు తీసుకోవడం ద్వారానే సమర్థంగా ఎదుర్కొనవచ్చు" అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. గాలుల వల్ల విద్యుత్ లైన్లు తెగిన చోట్ల, కరెంటు స్తంభాలు దెబ్బతిన్న ప్రాంతాల్లో వెంటనే మరమ్మతులు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రైతుల పొలాల్లో వర్షపు నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని, తక్షణ చర్యలు తీసుకోవాలని



వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఆహారం, తాగునీరు, నిత్యావసర వస్తువులు అందించే కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి చురుకుగా పాల్గొనాలని సూచించారు. అలాగే గర్భిణి స్త్రీలు, పసిపిల్లలకు మంచి ఆహారం వారికి అందేలా చర్యలు తీసుకుంటూ, అత్యవసరంగా ఆహారం అందించడానికి వీలుగా ద్వారకాతిరుమల ఆలయంలో ఆహారాన్ని తయారుచేయించి, వాహనాల్లో ఆహారాన్ని తరలించే విధంగా కూడా ఆలయ అధికారులతో ఎమ్మెల్యే మద్దిపాటి మాట్లాడారు. గ్రామాల్లో ఆరోగ్య సేవలు నిరంతరంగా కొనసాగించేలా ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, గర్భిణి స్త్రీలు, పసిపిల్లలను, వృద్ధులు, వికలాంగులు సురక్షితమైన ప్రదేశంలో ఉంచుతూ వారికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రభుత్వ ప్రైవేట్ అంబులెన్స్‌లు జాబితా సిద్దం చేయడం జరిగింది. అధికారులతో సమన్వయం చేసుకుంటూ అంబులెన్స్ లను అంధుబాతులో ఉంచుకోవాలి. అదనపు జేసీబీలు, ఇతర యంత్రాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. అవసరమైతే తన సొంత ఖర్చులతోటి ఈ పనులకు సంబందించిన బిల్లులు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. ఈ కష్టాలలో ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పశువులను కూడ సురక్షితమైన ప్రాంతాలకు చేర్చి, వాటి ఆహారానికి తాగునీరుకు అందించి, పశువులకు ఏ విధమైన హాని లేకుండా ఏర్పాట్లు చేయాలనీ పశువైద్య వ్యవసాయ అధికారులను ముందుగానే చార్యలు తీసుకోవాలని ఆదేశించారు. "నేను ప్రజలకు అందుబాటులో ఉంటాను. మీరు నేరుగా కాల్ ద్వారా నన్ను సంప్రదించండి లేదా టోల్ ఫ్రీ నంబర్లును సంప్రదించవచ్చు," అని ప్రజలకు భరోసా ఇచ్చారు. కూటమి శ్రేణులు, ప్రజాప్రతినిధులు అందరూ గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేసి, ప్రజల ప్రాణాలు ఆస్తుల భద్రత కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# సర్వేపల్లిలో విద్యుత్ విప్లవానికి శ్రీకారం

## రైతులకు అందుబాటులో ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ షెడ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడి




పొదలకూరు, (చైతన్యరథం): రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారనున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ షెడ్ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. ఈ రిపేర్ షెడ్‌ను శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎస్ఈ రాఘవేంద్రతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ "రైతుల సౌకర్యార్థం పొదలకూరులోనే ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ షెడ్ ప్రారంభమవడం ఆనందకరం" అని తెలిపారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్‌లు దెబ్బతిన్నప్పుడు వాటిని నెల్లూరు లేదా గూడూరు వరకు తీసుకెళ్లి రిపేర్ చేయించుకోవడం ఎంతో క్లిష్టమైన పని అయ్యేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన ఈ షెడ్ ద్వారా రైతులకు త్వరితగతిన సేవలు అందుతాయని అన్నారు. కలువాయి, మనుబోలు, రాపూరు, సైదాపురం, పొదలకూరు మండలాలకు ఈ షెడ్ ఎంతో మేలు చేస్తుందని, నెలకు 100కు పైగా ట్రాన్స్‌ఫార్మర్‌లను రిపేర్ చేసే సౌకర్యం ఈ కేంద్రంలో ఉందని చెప్పారు. బీఓటీ విధానంలో కాంట్రాక్టర్ ఈ షెడ్‌ను ఐదేళ్ల పాటు నిర్వహించి, తరువాత ప్రభుత్వానికి అప్పగిస్తారని వివరించారు. పొదలకూరును అభివృద్ధి చేయడంలో తాము ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు.

ఇప్పటికే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేసి స్థానికులతో పాటు సంగం, మనుబోలు, చేజర్ల, రాపూరు, సైదాపురం మండలాల ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. మరోవైపు ఆర్డీఎస్ పథకం కింద సర్వేపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా రూ.95 కోట్ల వ్యయంతో అన్ని సింగిల్ ఫేజ్ లైన్లను త్రీఫేజ్ లైన్లుగా మార్చే పనులు జరుగుతున్నాయని సోమిరెడ్డి చెప్పారు. ఈ పనులు మరో రెండు మూడు నెలల్లో పూర్తవుతాయని, త్రీఫేజ్ కరెంట్ అందుబాటులోకి రాగానే రైతులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. త్రీఫేజ్ కరెంట్ ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు.

# మొంథా తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలి

## అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు



రాజమహేంద్రవరం, (చైతన్యరథం): మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అలాగే అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. తుపాన్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ పై ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్, తాగునీరు, రవాణా సేవలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని.. అలాగే బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మూడు రోజుల వరకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, నిత్యావసర సరుకులను ముందుగానే కొనుగోలు చేసి ఇళ్లల్లో ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలను కోరారు.




# తిరుపతి గ్రేటర్ ఆలోచన సీఎం చంద్రబాబుదే

## యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

తిరుపతి, (చైతన్యరథం): తిరుపతి ప్రాంత అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే పురుడు పోసుకుందని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. ఆదివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడుల హయాంలో తిరుపతిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో వైసిపి కార్పొరేటర్ల తీరు హాస్యాస్పదంగా ఉందని చెప్పుకొచ్చారు. గ్రేటర్ ఆలోచన చంద్రబాబు నాయుడు దేనని, అలాంటిది ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి ప్రచారం చేయడాన్ని తప్పు పట్టారు. గ్రేటర్ చేయాలన్న ఆలోచనతోనే గత టీడీపీ హయాంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు అన్ని కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. వైసిపి చీప్ పాలిటిక్స్ చేస్తోందని, వీటిని ఆపకపోతే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని, ఇప్పటికే ప్రజా తీర్పు ద్వారా వైసిపిని ఓట్లతో ప్రజలు బుద్ధి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతిదీ రాజకీయం చేస్తూ వైసిపి పబ్బం గడుపుకుంటోమ్దని ఆరోపించారు. అందరి అభిప్రాయాలను తీసుకొని గ్రేటర్ ప్రతిపాదనను ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతుందని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ను పూర్తి చేయకుండానే కరుణాకర్ రెడ్డి ఫోటోలు దిగి హంగామా చేసుకున్నారని, ఆ స్థలాన్ని తుడాకు కేటాయించి.. ఆర్సి రోడ్డులోని రైతు బజార్ పక్కన ఉన్న స్థలంలో మున్సిపల్ కార్పొరేషన్ భవనాన్ని నిర్మించాలని ఆనాడే తీర్మానించామన్నారు. అయితే వైసీపీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఇక్కడే బిల్డింగును కట్టేందుకు సిద్ధపడిందన్నారు. అయితే వాటిని పూర్తి చేయకుండా అలాగే వదిలేసారన్నారు. ఏది ఏమైనప్పటికీ కూటమి ప్రభుత్వం తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తుందని స్పష్టం చేశారు. డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలోనే తిరుపతిలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. గత ఐదేళ్ల కాలంలో వైసిపి తిరుపతిలో ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. కౌన్సిల్ సమావేశంలో వైసిపి కార్పొరేటర్లు ఇష్టానుసారంగా వ్యవహరించారని, అజెండాలో ఉన్న అంశాలను చర్చించకుండానే 100వ అంశాన్ని చర్చించాలని పట్టుపట్టడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. ముందస్తుగానే ప్లకార్డులు తెచ్చుకొని గ్రేటర్ కు వైసీపీ మద్దతు తెలుపుతోందని... కూటమి నాయకులు గ్రేటర్ కు వ్యతిరేకమంటూ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముందస్తు ప్రణాళికతోనే వైసీపీ డ్రామాలు ఆడుతోందని విమర్శలు గుప్పించారు. గ్రేటర్‌కు ఎవరు వ్యతిరేకం చెప్పలేదని, అసలు చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకే ఈ అంశాన్ని అజెండాలో పొందుపరిచారని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ అజెండాగా పెట్టుకుందని ఎద్దేవా చేశారు. ఇకనైనా అభివృద్ధిని అడ్డుకోవద్దని హితవు పలికారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు పాతకం వెంకటేష్, సుబ్బు యాదవ్, గంజి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# మొంథా ముప్పుపై ముందు జాగ్రత్త చర్యలు

**కలెక్టర్ లక్ష్మీశా తో ఫోన్‌లో మాట్లాడిన ఎంపీ కేశినేని శివనాథ్, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి, అకాల వర్షాలు నేపథ్యంలో సీజన్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి**

విజయవాడ, (చైతన్యరథం): రానున్న మూడు రోజుల పాటు మొంథా తుఫాన్ కారణంగా ఎన్టీఆర్ జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికలు దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్ ఆదివారం కలెక్టర్ లక్ష్మీశాతోఫోన్‌లో మాట్లాడారు. గత అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న ముందస్తు చర్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ రావటానికి ముందే ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి, అవసరం మేరకు పునరావాస శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని కొండ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని.. గర్భిణీలు, వృద్దులకు పరిస్థితిని బట్టి ముందే



పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించాలని సూచించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదమున్న ఆవాసాల్లోని ప్రజలకు ముందుజాగ్రత్తగా పునరావాస కేంద్రాల్లో ఉంచి సౌకర్యాలు కల్పించాలన్నారు.. తుఫాన్ నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగానే గ్రామాలు, పట్టణాల్లోని ప్రజలకు వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సేవలు అందించాలన్నారు. అలాగే కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజల నదీ తీరాలకు వెళ్లకుండా బందోబస్తు ఏర్పాటు చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కృష్ణానదితో పాటు బుడమేరు, మున్నేరులోని ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో వరద ప్రభావిత మండలాలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక, పౌర సరఫరాలు, మునిసిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.



# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

**పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ వెల్లడి**

పెనమలూరు, (చైతన్యరథం): తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో పోరంకి గ్రామంలో ఆంధ్ర హోమ్ ఫుడ్స్ రోడ్డు, డ్రైవర్ పేట రోడ్డు రెండూ కలిపి 45 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం చేసి ప్రారంభించడం సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, స్థానిక ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అనుక్షణం కష్టపడుతున్నామని, అయినా ఇంకా పలు ప్రాంతాలలో రోడ్లు వేయాలని ప్రజలు, రోడ్లపై నీరు నిలిచి నడవలేని స్థితిలో ఉంటున్నామని, విజ్ఞప్తులు వస్తున్నాయని తెలిపారు.గత వైసీపీ పాలనలో రోడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడం వలన ప్రస్తుత కూటమి ప్రభుత్వం పైన భారం పడుతుందని, అయినా ప్రజలందరూ ఇబ్బంది పడుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి అభివృద్ధి విషయంలో ఏమాత్రం వెనుకాడకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నాయకత్వంలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడం, సూపర్ 6 సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు అనిర్వచనీయం

**మనుబోలులో మెగా రక్తదాన శిబిరంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాళి**



సర్వేపల్లి, (చైతన్యరథం): నియోజకవర్గంలోని మనుబోలులో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంలో భారీ స్థాయిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ ఈ శిబిరాన్ని స్థానిక యువజన సంఘాలు, పోలీసు శాఖ, సామాజిక సంస్థలు కలిసి నిర్వహించాయి. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై, రక్తదానం చేస్తున్న యువత, స్వచ్ఛంద రక్తదాతలతో మాటలాడారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ, శిబిరాన్ని సమర్థంగా నిర్వహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. సోమిరెడ్డి మాట్లాడుతూ, "ప్రజల ప్రాణాలను కాపాడటంలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం అమోఘం. వారి స్మృతిని గౌరవించడంలో భాగంగా రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయం. ఇది నిజమైన సేవాతత్వానికి ప్రతీక" అని పేర్కొన్నారు. ప్రజల సురక్షిత జీవనానికి తమ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసుల ధైర్యసాహసాలను గుర్తుచేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది వరకు రక్తదానం చేయడానికి ముందుకు రావడం విశేషంగా మారింది. యువతలో సేవా భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి శిబిరాలు మరింత ప్రేరణాత్మకమని ఎమ్మెల్యే అన్నారు. ఆయన రక్తదానం చేసిన వారిని స్వయంగా అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, వైద్య బృందాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అగ్నిప్రమాద బాధితురాలిని ఆదుకున్న రుడా చైర్మన్

బూరుగుపూడి, (చైతన్యరథం): రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి, మానవత్వాన్ని చాటుకున్నారు. తూర్పు గోదావరి జిల్లా, జాలముడి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో తన జీవనాధారం కోల్పోయిన బాధితురాలు సిదే రత్నకుమారి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. సిదే రత్నకుమారి నడుపుతున్న బడ్డీ కొట్టు అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి, ఆమె కుటుంబం తీవ్రంగా నష్టపోయింది. ఈ విషయం తెలుసుకున్న బొడ్డు వెంకటరమణ చౌదరి వెంటనే స్పందించి, బాధితురాలిని పరామర్శించారు. నష్టపోయిన ఆమె బడ్డీ కొట్టును తిరిగి నిర్మించుకునేందుకు, కుటుంబానికి తాత్కాలిక ఊరట కల్పించేందుకు, బొడ్డు వెంకటరమణ చౌదరి తమ వంతుగా కొంత నగదును (ఆర్థిక సహాయాన్ని) రత్నకుమారికి అందజేశారు.



# వైద్య కళాశాలలపై వైసీపీ గోబెల్స్ ప్రచారం

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ధ్వజం**

దర్శి, (చైతన్యరథం): రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కారు అభివృద్ధిలో దూసుకుపోతుంటే చూసి ఓర్వలేని వైసీపీ సైకో బ్యాచ్ దుష్ప్రచారం చేస్తున్నారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నామని గోబెల్స్ ప్రచారం చేస్తూ సంతకాల సేకరణ పేరుతో ప్రజలలో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఆదివారం ఒక ప్రకటనలో వైసీపీ కోటి సంతకాల సేకరణ బోగస్ అని కొట్టిపారేశారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం లేదని అది కేవలం దుష్ప్రచారం మాత్రమేనని ఆమె ఖండించారు. జగన్ అండ్ సైకో బ్యాచ్‌కి మెడికల్ కాలేజీ లను గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఒక్కసారి అని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీ నిర్మాణాలకు ఒక పైసా కూడా ఖర్చు పెట్టకపోగా 50 శాతం ఎంబిబిఎస్ సీట్లను అమ్ముకున్నారని ఆమె విమర్శించారు. జీవో 107, 108, 133 ద్వారా 35 శాతం సెల్ఫ్ ఫైనాన్స్ మరో పదిహేను శాతం ఎన్నారై కోటా కింద మెడికల్ సీట్లు అమ్ముకున్న చరిత్ర వారిదని ఆమె విమర్శించారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఎంబిబిఎస్ సీట్లకు 12 లక్షలు ఎన్నారై సీట్లకు 20 లక్షలు ఫీజు నిర్ణయించి దోచుకొని 50 శాతం సీట్లను ప్రైవేటీకరించింది జగన్ కాదా అని ప్రశ్నించారు. 28 మెడికల్ కాలేజ్లు స్థాపించిన ఘనత మన చంద్రన్న, ఎన్టీఆర్ లదేనని ఆమె స్పష్టం చేశారు. నిమ్స్, సిమ్స్, గేమ్స్ బర్డ్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ జీవో మ వ్యాలీ మెడిటెక్ సిటీ స్థాపించిన ఘనత టీడీపీదేనన్నారు. 2021 కరోనాలో ఏపీలో లక్ష మరణాలు జే బ్రాండ్ మద్యంతో కిడ్నీలు లివర్ జబ్బులతో 35 లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఇప్పుడు మెడికల్ కాలేజీలు, నకిలీ మద్యం గురించి మాట్లాడే నైతికత ఎక్కడిది అని ప్రశ్నించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే సంకల్పంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆమె వివరించారు. పీపీపీ విధానం అంటే ప్రైవేటీకరణ కాదని మెడికల్ కాలేజీల నిర్వహణ మాత్రమేనని ఆమె వివరించారు. దీనిని రాజకీయం చేసే ప్రయత్నంలో భాగంగా వైసీపీ దుష్ప్రచార, చేస్తుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో ఒక్కొక్క కాలేజీలో 100 మెడికల్ సీట్లు అదనంగా లభించే విధంగా సరికొత్త విధానానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడితే మెడికల్ విద్యార్థులకు వరంగా మారిన ఈ పీపీపీ విధానాన్ని నిర్వీర్యం చేసేందుకు వైసీపీ సైకో బ్యాచ్ చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. 16 నెలల కూటమి పాలనలో ప్రజల అభివృద్ధి సంక్షేమం ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పన వైద్యం, ఆరోగ్యం అభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర సాధన దిశగా కూటమి ప్రభుత్వం పరుగులు తీస్తుందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ నిరంతర కృషితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో డబల్ ఇంజన్ ప్రభుత్వం దూసుకుపోతుందని ఆమె వివరించారు. విదేశాల్లో పెట్టుబడులు రాబట్టేందుకు లోకేష్, చంద్రబాబు గత కొన్ని రోజులుగా ఆస్ట్రేలియా, దుబాయిలలో పర్యటన ఆంధ్ర రాష్ట్ర సాంకేతిక పారిశ్రామిక అభివృద్ధి శరవేగంగా జరిగేందుకు బాటలు వేస్తుందని ప్రజలందరూ ఆదరించాలని, అభిమానించాలని, కూటమి ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా వర్గ వైషమ్యాలకు దూరంగా అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు చేయి చేయి కలుపుదామన్నారు. ఫేక్ పార్టీ ఫేక్ నాయకుల మాటలను ప్రజలు విశ్వసించరని ఆమె స్పష్టం చేశారు. మద్యం కుంభకోణంలో అడ్డంగా దొరికిపోయిన నేతలు మద్యం గురించి మాట్లాడుతుంటే దొంగే దొంగ దొంగ అని అరిచిన చందంగా ఉందని ప్రజలందరూ గమనిస్తున్నారని మీ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఆమె స్పష్టం చేశారు. ప్రతిష్టాత్మకమైన గూగుల్‌ను వైజాగ్ కు తీసుకువస్తే మతిభ్రమించిన జగన్మోహన్ రెడ్డి తాను తెచ్చానని కబుర్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆమె విమర్శించారు.







# పురాతన ఆలయాలకు పూర్వ వైభవం

**కొండల్లో, అడవుల్లో ఉన్న ఆలయాలను కాపాడుకుంటున్నాం, ప్రతి గుడిలోనూ భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యం కోసం రూ.10 వేలు మంజూరు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోపాటు ఆలయాల ఆధ్యాత్మిక శోభకు కృషి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

అనుమసముద్రంపేట, (చైతన్యరథం): రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఆధ్యాత్మికత, ధార్మిక చింతన, సనాతన ధర్మ పరిరక్షణకు చిత్తశుద్ధితో తమ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం అనుముసముద్రంపేట మండలంలోని కావలి ఎడవల్లి గ్రామంలో శ్రీ కోదండ రామాలయం భూమి పూజ, పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఆనం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. తొలుత 51 లక్షల జల్జీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న వాటర్ ట్యాంకు శంకుస్థాపన చేశారు. 31లక్షలతో సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. అనంతరం భక్తులందరితో కలసి రూ. 1.50 కోట్ల తో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి శాస్త్రోక్తంగా నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పజెప్పిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులకు కోట్లాది రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం దృష్టిలో సుమారు 27 వేల ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయంలో కూడా భగవంతుని ఆరాధన, ధూప దీప నైవేద్యాలు సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టామన్నారు.

**గ్రామ దేవతల ఆలయాల అభివృద్ధికి నిధులు**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆత్మకూరు నియోజకవర్గంలో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఒక్కొక్క ఆలయానికి రూ. 5 లక్షలు చొప్పున ఆత్మకూరు నియోజకవర్గంలో 77 గ్రామాలకు రూ. 3.85 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 17 ఆలయాల పునర్నిర్మాణ పనులు మొదలు పెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 59 ఆలయాలకు ధూప దీప నైవేద్యం కింద ప్రతి ఆలయానికి రూ. 10వేలు ఆలయ అర్చకుని ఖాతాకు జమ చేస్తున్నట్లు చెప్పారు.టిటిడి శ్రీవాణి నిధులతో గ్రామాల్లో నూతన ఆలయాల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు.

**అడవుల్లో, కొండల్లో ఆలయాలకు రక్షణ**

అడవుల్లో, కొండల్లో ఉన్న ఆలయాలను కూడా కాపాడుకోవాలని లక్ష్యంతో ఆ ఆలయాల అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. శ్రీశైలం అడవుల్లో ఉన్న మల్లికార్జున స్వామి ఆలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కమలాపురం నియోజకవర్గంలోని పుష్పగిరి వద్ద పెన్నా నది ఒడ్డున ఉన్న ఎంతో విశిష్టత గల శివ కేశవుల ఆలయ అభివృద్ధికి చర్యలు చేపట్టామని చెప్పారు. కొండల్లో ఇప్పటివరకు చెంచులు, గిరిజనులు ఆలయాలను కాపాడుకుంటూ వచ్చారని, ఇకనుంచి ప్రభుత్వమే ఆ ఆలయాల బాధ్యతను కూడా తీసుకుంటుందని మంత్రి ఆనం స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ సనాతన ధర్మాన్ని కాపాడటానికి, హిందు మత పరిరక్షణకు, ఆధ్యాత్మికత, భగవంతుని ఆశీస్సులు ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, పలువురు మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**రక్తదాన శిబిరంలో నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**




కోవూరు, (చైతన్యరథం): సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన పోలీసు అమర వీరులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఘన నివాళులు అర్పించారు. పోలీసు అమరవీరుల సంస్మరణోత్సవాన్ని పురస్కరించుకొని కోవూరు పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఒక యూనిట్ రక్తంతో ముగ్గురి ప్రాణాలను రక్షించగలమనే సత్యాన్ని మనందరం గుర్తుంచుకోవాలన్నారు. రక్తదానం చేసేందుకు కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముందుకు వచ్చిన యువతను ఆమె అభినందించారు. పోలీసు అమరవీరుల సంస్మరణార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాత ఒక ప్రాణదాతగా ఆమె అభివర్ణించారు. రక్తదానం అనేది యాక్సిడెంట్, ప్రసూతి లాంటి సందర్భాలలో ఎక్కడో ఆసుపత్రిలో ప్రాణాపాయ పరిస్థితిలో వున్న వ్యక్తికి ప్రాణం పోసే మహత్తర కార్యమన్నారు. సేవా భావంతో రక్తదానం చేస్తున్న రక్తదాతలు మరెందరికో ప్రేరణ కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, కోవూరు, కొడవలూరు, బుచ్చిరెడ్డి పాళెం సర్కిల్ సిఐ లు సుధాకర్ రెడ్డి, సురేంద్రబాబు, శ్రీనివాసులు రెడ్డితో పాటు కోవూరు నియోజకవర్గ పరిధిలోని 5 పోలీస్ స్టేషన్ల సిబ్బంది, పెన్నాడెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, కోవూరు మండల టీడీపీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి, జెట్టి మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలతో సామాజికాభివృద్ధి

**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

ఉదయగిరి, (చైతన్యరథం): ఉదయగిరి పట్టణంలోని పాత బస్టాండ్ సెంటం, కలిగిరి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం అమెరికాలోని అట్లాంటా నివాసి మిక్కిలినేని గౌతమి జయంతిని పురస్కరించుకుని, ఆమె జ్ఞాపకార్థంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. సామాజిక సేవా స్ఫూర్తితో, నిరుపేదలు, అవసరమైన వారికి ఉచిత భోజనం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, స్థానికులు, మహిళలు, పిల్లలు పాల్గొని భోజనం స్వీకరించారు. ఈ మహోత్సవానికి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, స్వయంగా భోజనం వడ్డించి, ప్రజలతో కలసి భోజనం చేశారు. ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయన్నారు. మిక్కిలినేని గౌతమి జ్ఞాపకార్థం ఇలాంటి సేవలు నిర్వహించడం ఎంతో ప్రశంసనీయమైన విషయం," అని తెలిపారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం ప్రజలకు సేవచేస్తూ, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అనేక కార్యక్రమాల ు చేపడుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



## పేదల ఆరోగ్య సంరక్షణే సీఎం చంద్రబాబు లక్ష్యం

**తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు**




యర్రగొండపాలెం, (చైతన్యరథం): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, టీడీపీ నాయకులతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు..వివిధ రోగాలతో ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకున్న 29 మందికి రూ:23,27,678 రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎరిక్షన్ బాబు స్వహస్తాలతో అందించారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను అందుకున్న బాధితులు సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఎరిక్షన్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపదలో అండగా సీఎం సహాయనిధి

## చెక్కులు పంపిణీ చేసిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, (చైతన్యరథం): రాప్తాడు నియోజకవర్గానికి చెందిన 8మంది లబ్ధిదారులకు, 9 లక్షల 22వేల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఇద్దరికి 90 వేల రూపాయలు, కళ్యాణదుర్గం కి చెందిన పి జయమ్మ కి 25వేల 7వందలు, మొత్తం 11మంది లబ్ధిదారులకు 10లక్షల 37వేల 7వందలు రూపాయల విలువైన సీఎంఆర్ కు చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో రూరల్ మండలం, సిండికేట్ నగర్ కి చెందిన ఎం.చౌడప్పకు 85వేల 7వందలు, కక్కలపల్లి కాలనీకి చెందిన కుమ్మర ఓబులపతికి 3లక్షల 50వేలు, కట్టకందపల్లికి ెందిన జెన్నే నాగాంజనమ్మకు 54వేల 9వందలు రాప్తాడు మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన గజ్జల శివమ్మకు 20వేల రూపాయలు, కనగానపల్లి మండలం తూముచెర్ల గ్రామానికి చెందిన యాతం జయశంకర్ కు 31వేల రూపాయలు, చెన్నేకొత్తపల్లి మండలం పెద్దమొగలాయపల్లి గ్రామానికి చెందిన జి విజయలక్ష్మి కి 24వేల రూపాయలు, వెంకటంపల్లి గ్రామానికి చెందిన నాగలక్ష్మి కి 2లక్షల 38వేలు, నాగసముద్రం కి చెందిన ఆర్ లక్ష్మీదేవికి 1లక్ష 18వేల 2వందలు, కళ్యాణదుర్గం కి చెందిన పి జయమ్మ కి 25వేల 7వందలు, మొత్తం 9మంది లబ్ధిదారులకు, 9లక్షల, 47వేల, 7వందల రూపాయల విలువైన సీఎం సహాయ నిధిచెక్కులను ఆయా మండలాల నాయకుల సమక్షంలో సంబంధిత లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



# వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా చేరికలు

## కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన మంత్రి ఎస్ సవిత

పెనుకొండ, (చైతన్యరథం): పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిగి మండలానికి చెందిన వైసీపీ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ తో పాటు మరో 30 కుటుంబాలు వైసీపీని వీడి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. అదే విధంగా పెనుకొండ నియోజకవర్గంలో మంత్రి సవిత సారథ్యంలోని అభివృద్ధి దూసుకెళ్తోందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి చేరామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణ గురించి ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి

## వైసీపీ చీఫ్ జగన్మోహన్ రెడ్డికి మడకశిర ఎమ్మెల్యే హెచ్చరిక




మడకశిర, (చైతన్యరథం): నందమూరి నటసింహం, పద్మభూషణ్, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణపై ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మడకశిర ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు తీవ్రంగా ఖండించారు. బాలకృష్ణను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే జగన్మోహన్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి బాలకృష్ణపై అవాకులు, చెవాకులు పేలితే అభిమానులెవ్వరూ సహించే పరిస్థితి ఉండదని జగన్మోహన్ రెడ్డిని హెచ్చరించారు. అనంతపురంలోని తన నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాజు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో మద్యం సేవించి మాట్లాడారంటూ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గం అన్నారు. సమాజంలో గౌరవ మర్యాదలు కలిగిన వారిపై ఉద్దేశపూర్వకంగా బురదజల్లడం జగన్మోహన్ రెడ్డికి, వైసీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. మంచితనానికి బాలకృష్ణ మారుపేరు అని, తన పని తాను చేసుకుపోయే మనస్తత్వం ఉన్న వారు బాలకృష్ణ అని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డిలా తండ్రి పదవిని, పార్టీని అడ్డుపెట్టుకుని అవినీతి, అక్రమాలు, దుర్మార్గాలకు పాల్పడే మనస్తత్వం బాలకృష్ణకు లేదని పేర్కొన్నారు. బాలకృష్ణ గురించి మాట్లాడేముందు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు.

## కోడూరుపాడు పొర్లుకట్ట

# పనులు వేగవంతం చేయండి



నెల్లూరురూరల్, (చైతన్యరథం): కోడూరుపాడు పొర్లు కట్ట మరమ్మతు పనులు శరవేగంగా సాగుతున్నాయని టీడీపీ నెల్లూరు రూరల్ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడించారు. వాతావరణ శాఖ తుపాను హెచ్చరికల నేపథ్యంలో రానున్న భారీ వర్షాలు, ఎగువనున్న సోమశిల డ్యామ్ నుండి పెన్నానదికి వచ్చే వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని పొర్లు కట్టలు నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ, తీర ప్రాంత లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కుడుముల చిరంజీవి, 1వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు జావీద్, కోడూరుపాడు పీ.ఎ.సి.ఎస్. సొసైటీ చైర్మన్ గంగి జయరామిరెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జ్ తంబి శ్రీనివాసులు, టిడిపి నాయకులు కల్లూరు మోహన్, తంబి శ్రీను, టీ.సత్యం, టి.మల్లి, ఇరిగేషన్ డి.ఇ. అనిల్ రెడ్డి, ఎ.ఇ. అలీ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర్లకు ప్రాధాన్యత

## వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడి





గోరంట్ల, (చైతన్యరథం): పార్టీ, నామినేటెడ్ పదవులతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. గోరంట్ల మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన వడ్డే ఓబన్న విగ్రహాన్ని మంత్రి సవిత ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, వడ్డెర కులస్తులకు మేరకు గతంలో ఓబన్న విగ్రహం ఏర్పాటు చేయాలని వడ్డెర కులస్తులు కోరారని సొంత నిధులతో విగ్రహాన్ని అంద చేశానని మంత్రి సవితమ్మ తెలిపారు. బీసీలకు టీడీపీతో, రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యం లభిస్తోందన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. బీసీల మనోభావాలకు గౌరవమిస్తూ, విశ్వకర్మ జయంతి, వాల్మీకి జయంతి, కనకదాస జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనన్నారు. రేనాటి యోధుడు, అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య దాష్టీకాలను ఎదిరించి మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటానికి నాంది పలికిన వడ్డే ఓబన్న జయంతిని కూడా అధికారికంగా నిర్వహించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఈ ఏడాది జనవరి 11న ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీల ఆత్మగౌరవానికి సీఎం చంద్రబాబు ఎప్పుడూ ప్రాధాన్యమిస్తూ ఉంటారన్నారు. ఈ క్రమంలో బీసీల అభ్యున్నతికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో అత్యధికంగా లబ్ధి పొందేది బీసీలేనన్నారు. పెనుకొండలో కూటమి అభ్యర్థిగా తన విజయంలో వడ్డెర సామాజిక వర్గీయులు కీలక భూమిక పోషించారని కొనియాడారు.

### స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెర సామాజిక వర్గీయులకు అధిక ప్రాధాన్యమివ్వనున్నామని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లోనూ వడ్డెర నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించామన్నారు. వడ్డెరలకు క్వారీ కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లతో పాటు సీనరేజ్ ఫీజులో 50 శాతం రాయితీ కూడా అందిస్తామన్నారు. వడ్డెరలను ఎస్టీలో చేర్చే అంశం సీఎం చంద్రబాబునాయుడు దృష్టిలో ఉందన్నారు. వడ్డెరలను అన్ని విధాలా అభివృద్ధి చెందేలా సీఎం చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు.

### విద్యతోనే ముందంజ

వడ్డెరలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలంటే విద్య తప్పనిసరి అని మంత్రి సవిత వెల్లడించారు. వడ్డెరలు తమ బిడ్డలను ఉన్నత విద్య చదివేలా ప్రోత్సహించాలన్నారు. వడ్డెర సామాజిక వర్గీయుల వినతి మేరకు తన తండ్రి పేరు మీద ఉన్న ఎస్ఆర్ఆర్ ట్రస్టు ద్వారా సొంత నిధులతో గోరంట్ల మండల కేంద్రంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, బీజేపీ జిల్లా అధ్యక్షులు శేఖర్ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, వడ్డెర సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వడ్డే వెంకట్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో వడ్డెర సామాజిక వర్గీయులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ యోధుడు 'కొమురం భీం'

### కీర్తించిన ప్రధాని నరేంద్రమోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి ఆదివారం దేశ ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించే మన్‌కీ బాత్ కార్యక్రమంలో తెలంగాణ వీరుడు 'కొమురం భీం'ను కీర్తించారు. 20వ శతాబ్దం తొలినాళ్లలో దేశ ప్రజలకు స్వాతంత్ర్యం సుదూర స్వప్నంగా ఉండేదన్న మోదీ.. ఆ కాలంలో బ్రిటీష్‌వారి దోపిడీని గుర్తు చేశారు. అప్పట్లో తెలంగాణ, హైదరాబాద్ ప్రజలపై దమనకాండ తీవ్రంగా ఉండేదన్న మోదీ.. ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై, బ్రిటీషర్ల అకృత్యాలపై 20 ఏళ్ల వయసులో కొమురం భీం ఉద్యమించాడని మోదీ చెప్పారు. నిజాం పోలీసు అధికారిని కొమురం భీం చంపడమే కాకుండా, అరెస్ట్ కాకుండా తప్పించుకోగలిగారని కీర్తించారు. అసంఖ్యాక ప్రజల హృదయాల్లో, ముఖ్యంగా ఆదివాసీల మనస్సుల్లో.. కొమురం భీం సుస్థిరస్థానం సంపాదించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కొమురం భీం నుంచి యువత ఎంతో నేర్చుకోవాలని కూడా ప్రధాని మోదీ సూచించారు.

## రూ.10 కోట్లు ఇవ్వకుంటే మీ కొడుకుని చంపేస్తాం..

### బీజేపీ ఎంపీకి బెదిరింపు కాల్

న్యూఢిల్లీ: బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీ, లోక్‌సభలో ఆ పార్టీ చీఫ్ విప్ సంజయ్ జైశ్వాల్‌కు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. రూ.10 కోట్ల ఇవ్వకుంటే ఆయన కుమారుడిని చంపేస్తామని అజ్ఞాత వ్యక్తులు బెదిరించినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కొద్దిపాటి వ్యవధిలోనే తనకు రెండు బెదిరింపు కాల్స్ వచ్చినట్టు సంజయ్ జైశ్వాల్ శనివారం నాడు ఫిర్యాదు చేశారని ఎస్‌డీపీఓ (బెట్టాయ్ టౌన్) వివేక్ దీప్ తెలిపారు. టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి కాల్ చేసిన వ్యక్తిని ట్రాక్ చేస్తున్నట్టు చెప్పారు. కాల్ చేసిన వ్యక్తికి క్రిమినల్ ముఠాతో సంబంధం ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. రాజకీయ వైరం ఉన్నట్టు ఎలాంటి సమాచారం లేదని, అయితే అన్ని కోణాల్లోంచి దర్యాప్తు జరుపుతున్నామని ఆయన తెలిపారు. సంజయ్ జైశ్వాల్ బిహార్‌లోని పశ్చిమ చంపరాన్ నియోజకవర్గానికి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీహార్ బీజేపీ చీఫ్‌గా కూడా ఆయన సేవలందించారు.

# వచ్చే నెలలో పీఎం కిసాన్ నిధులు

- 21వ విడత విడుదలకు సన్నద్ధం
- రైతులకు ఈకేవైసీ తప్పనిసరి
- ఆధార్ లింక్‌ను నిర్ధారించుకోవాలి



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం 2025 నవంబర్ ప్రారంభంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 21వ విడతను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. దీని ద్వారా దేశంలోని 8.5 కోట్ల మంది అర్హులైన రైతులకు రూ.2,000 అందనున్నాయి. ఈ పథకం డబ్బులు బ్యాంకులో జమకావాలంటే లబ్ధిదారులు ఈకేవైసీని పూర్తి చేయాలి. సకాలంలో చెల్లింపులను స్వీకరించడానికి వారి ఆధార్ లింక్ చేయబడిందని నిర్ధారించుకోవాలి. ఈ మేరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫం రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నిధులను జమ చేస్తుంది. రైతులు తమ ఆధార్ లేదా బ్యాంక్ నంబర్‌ను ఉపయోగించి పీఎం.కిసాన్.జీవోవీ.ఇన్‌లో వారి చెల్లింపు స్థితిని తెలుసుకోవచ్చు. ప్రధానమంత్రి-కిసాన్ సమ్మాన్ నిధి యోజన అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000లను అందిస్తోంది. ఈ మొత్తాన్ని ఒక్కొక్కరికీ రూ.2,000 చొప్పున మూడు వాయిదాల్లో చెల్లిస్తారు. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ వ్యవస్థ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తారు. అయితే ఈ డబ్బులను నవంబర్ మొదటి లేదా రెండో వారంలో రైతుల ఖాతాల్లో జమ చేయబడనున్నట్లు సమాచారం. కాగా, రైతులు ఈకేవైసీ కోసం పీఎం కిసాన్ పోర్టల్‌కు లింక్ చేయబడిన ఆధార్ మొబైల్ నంబర్‌కు పంపబడిన ఓటీపీని టైప్ చేయడం ద్వారా లేదా పీఎం.కిసాన్.జీవోఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, ఫేస్ రికగ్నైజేషన్ ఉపయోగించి అతని ఆధార్ మొబైల్ నంబర్‌కు లింక్ చేయడం ద్వారా లబ్ధిదారుడు స్వతంత్రంగా ఈకేవైసీని ధృవీకరించవచ్చు. ప్రభుత్వం 2023 జూన్‌లో ఫేస్ అథెంటికేషన్ ఫీచర్‌తో రైతుల కోసం పీఎం-కిసాన్ మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఓటీపీ లేదా వేలిముద్ర లేకుండా తన ముఖాన్ని స్కాన్ చేయడం ద్వారా రైతు ఇంట్లో కూర్చొని ఈకేవైసీ చేయవచ్చు. భారతదేశం అంతటా వ్యవసాయ వృద్ధిని పెంచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది.

# సల్మాన్‌ఖాన్‌ను టెర్రరిస్ట్‌గా ప్రకటించిన పాక్




బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్థాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడిని ఏకంగా ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. సల్మాన్‌ను పాక్ ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటిస్తూ అధికారిక నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల సౌదీ అరేబియాలో జరిగిన 'జాయ్ ఫోరమ్ 2025' కార్యక్రమంలో సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆ కార్యక్రమంలో పాకిస్థాన్‌ను, బలూచిస్థాన్‌ను సల్మాన్ వేరు చేసి మాట్లాడడమే ఆ దేశ ఆగ్రహానికి కారణం. ఆ కార్యక్రమంలో పాల్గొన్న సల్మాన్ మాట్లాడుతూ 'సౌదీ అరేబియాలో హిందీ సినిమాలు సూపర్‌హిట్ అవుతున్నాయి. తమిళం, తెలుగు, మలయాళం సినిమాలు కూడా మంచి ఆదరణ పొందుతున్నాయి. ఇక్కడ పాకిస్థాన్ నుంచి, ఆఫ్గానిస్థాన్ నుంచి, బలూచిస్థాన్ నుంచి కూడా వచ్చిన వారు చాలా మంది ఉన్నారు' అని సల్మాన్ అన్నాడు. పాకిస్థాన్, బలూచిస్థాన్‌లను వేర్వేరుగా ప్రస్తావించడంతో పాక్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. సల్మాన్ వ్యాఖ్యలను దేశ వ్యతిరేక చర్యగా పరిగణించిన పాక్ ప్రభుత్వం అతడు ఒక ఉగ్రవాది అని ముద్ర వేసింది. పాకిస్థాన్ ఉగ్రవాద నిరోధక చట్టం, 1997లోని 4వ షెడ్యూల్ కింద సల్మాన్ పేరును చేర్చింది. ఉగ్రవాదులతో సంబంధాలున్నట్లు అను మానించే వ్యక్తులు ఉండే బ్లాక్‌లిస్ట్‌లో సల్మాన్ పేరును చేర్చింది. ఇలా బ్లాక్ లిస్ట్‌లో ఉన్న వ్యక్తుల కదలికలపై పాక్ చట్టాల ప్రకారం నిఘా పెడతారు. వారిపై ఆంక్షలు విధిస్తారు. అవసరమైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటారు. అయితే సల్మాన్ వ్యాఖ్యలు బలూచిస్థాన్ వేర్పాటు వాద నేతల్లో మాత్రం ఆనందాన్ని కలిగించాయి. బలూచిస్థాన్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రముఖ న్యాయవాది మీర్ యార్ బలూచ్.. సల్మాన్ చేసిన వ్యాఖ్యలు ఆరు కోట్ల ప్రజలకు ఆనందాన్ని కలిగించాయన్నారు.

# దేశవ్యాప్త ఎస్‌ఐఆర్‌పై నేడు ఈసీ కీలక ససమావేశం




న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు భారత ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించి సోమవారం మధ్యాహ్నం 4.15 గంటలకు ఎన్నికల కమిషన్ మీడియా సమావేశం ఏర్పాటు చేస్తోంది. 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాలతో సహా 10 నుంచి 15 రాష్ట్రాల్లో తొలివిడత ఎస్‌ఐఆర్ నిర్వహించే తేదీలను ఈసీ ఈ సందర్భంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో సాధ్యమైనంత త్వరగా ఎస్‌ఐఆర్‌ను పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ భావిస్తోంది. తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అసోం, పుదుచ్చేరిలో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నందున తొలివిడత ఎస్‌ఐఆర్‌లో ఆ రాష్ట్రాలు చోటుచేసుకోనున్నాయి. అయితే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతున్న, జరగడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల అధికారులు తలమునకలై ఉంటారు కావున వాటి జోలికి వెళ్లరాదని భావిస్తోంది. బీహార్‌లో ఇటీవలే ఎస్‌ఐఆర్ ప్రక్రియను ఎన్నికల కమిషన్ పూర్తి చేసి ఓటర్ల జాబితాను ప్రచురించింది. సెప్టెంబర్ 30 నాటికి తుది జాబితాలో 7.42 కోట్ల ఓటర్లు చోటుచేసుకున్నారు. నవంబర్ 6,11 తేదీల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడనున్నాయి.

# మావోయిస్టుల లొంగుబాటు



నార్త్ బస్తర్ కాంకేర్: ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో 21 మంది మావోయిస్టులు ఆదివారంనాడు లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 9 మంది పురుషులు ఉన్నారు. వీరిలో నలుగురు డీవీసీ ఎంలు, 9 మంది ఏసీఎంలు, 8 మంది పార్టీ సభ్యులు ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు 18 ఆయుధాలను పోలీసులకు స్వాధీనం చేసినట్టు బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందరరాజ్ తెలిపారు. వీరంతా కుమారి/కిస్కోడో ప్రాంత కమిటీ కేష్కల్ డివిజన్ (నార్త్ సబ్ జోనల్ బ్యూరో)కు చెందిన వారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులు 3 ఏకే-47 రైఫిల్స్, 4 ఎస్ఎల్‌ఆర్ రైఫిల్స్, 2 ఇన్‌సాస్ రైఫిల్స్, 6 పాయింట్ 303 రైఫిల్స్, 2 సింగిల్ షాట్ రైఫిల్స్, ఒక బీజీఎల్ వెపన్ స్వాధీనం చేసినట్టు వివరించారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని నిర్మూలించే క్రమంలో 21 మంది మావోయిస్టులు లొంగిపోవడం కీలక పరిణామమని, వారందరికీ పునరావాసం కల్పిస్తామని సుందర్‌రాజ్ చెప్పారు. తక్కిన మావోయిస్టు క్యాడెర్ కూడా శాంతి మార్గాన్ని ఎంచుకుని జనజీవన స్రవంతిలో కలవాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఛత్తీస్‌గఢ్‌ను 2026 మార్చి కల్లా నక్సల్స్ రహిత రాష్ట్రం చేయాలనే లక్ష్యంతో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం ఉన్నాయి.

# రైతు చేసిన పనికి 50 నెమళ్లు మృతి

తమిళనాడులో తీవ్ర విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ రైతు చేసిన పనికి 50 నెమళ్లు మృతి చెందాయి. ఓ రైతు తన మొక్కజొన్న పంటను పక్షులు, జంతువుల నుంచి కాపాడేందుకు పొలం చుట్టూ ఆహార పదార్థాల్లో ఎలుకల మందుని కలిపి పెట్టారు. పొలం వద్దకు వచ్చిన నెమళ్ళు ఆ ఆహారం తిని మృత్యువాత పడ్డాయి. సుమారు 50 నెమళ్లు మృతిచెందాయి. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఘటనాస్థలిని పరిశీలించి సదరు రైతుని అరెస్టు చేశారు. తెన్‌కాశీ జిల్లాలోని మీనాక్షిపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





# రష్యాకు కొత్త యుద్ధ శక్తి!



**- బూరెవెస్ట్‌నిక్ ప్రయోగం సక్సెస్: పుతిన్**

**- అపరిమిత పరిధితో అణుశక్తి క్షిపణి రెడీ**

రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం వచ్చిచేరనుంది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్' క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్టు దేశాధినేత పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపునకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ వాటిని స్వయంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన ఓ సమావేశంలో మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' కూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14వేల కిలోమీటర్లు ప్రయాణించిందని తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు. 10వేల మందికిపైగా ఉక్రెయిన్ సైనికులను చుట్టుముట్టినట్టు గెరాసిమోవ్ వివరించారు. 31 బెటాలియన్లతో కూడిన ఉక్రెయిన్ సాయుధ దళాల బృందాన్ని అడ్డుకున్నట్లు చెప్పారు.

# రెడ్ కార్పెట్‌పై ట్రంప్ స్టెప్పులు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కొన్ని అంశాల్లో ప్రత్యేక శైలి ఉంటుంది. వాటిల్లో డ్యాన్స్ కూడా ఒకటి. ఎన్నికల ప్రచారంవేళ ట్రంప్ స్టెప్పులు బాగా పాపులర్ అయ్యాయి. తాజాగా మలేసియాలో ఫ్లైట్ దిగిన వెంటనే ఆయన డ్యాన్స్ చేయడం విశేషం. ఆసియాన్ సదస్సులో పాల్గొనేందుకు ట్రంప్ దాదాపు 23 గంటలపాటు విమాన ప్రయాణం చేసి కౌలాలంపుర్ చేరుకున్నారు. ఎయిర్ ఫోర్స్‌వన్‌నుంచి కిందకు దిగగానే ఆయనకు దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వాగతం పలికారు. ట్రంప్ రెడ్ కార్పెట్‌పై నడుచుకుంటూ వస్తుండగా.. అక్కడ ఓ బృందం సంప్రదాయ నృత్యం చేస్తోంది.. ఇంకేముంది.. ట్రంప్ ఉత్సాహంగా అటువైపునడిచి తన మార్క్ డ్యాన్స్‌ను చేయడం మొదలుపెట్టారు. ఇక అతిథితోపాటు.. మలేసియా ప్రధాని అన్వర్ కూడా సంగీతానికి అనుగుణంగా స్టెప్పులేశారు. ఆసియాన్ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకునేందుకు ట్రంప్ ఈ పర్యటన చేపట్టారు. జపాన్ కొత్త ప్రధాని తకాయిచి, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, దక్షిణ కొరియా నేతలు కూడా హాజరుకానున్నారు. సమావేశంలో భారత ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో ప్రసంగించనున్నారు.

# పారిస్‌లో ప్రియురాలితో ట్రుడో

**డేటింగ్ రూమర్లవేళ చెట్టాపట్టాల్**



కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో.. అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగులో ఉన్నారంటూ వార్తలు వస్తున్న వేళ.. తాజాగా వారిద్దరూ కలిసి ఓ పార్టీలో పాల్గొన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పారిస్‌లోని థియేటర్ నుంచి శనివారం రాత్రి ట్రూడో, కేటీ పెర్రీ చేతిలో చేయి వేసుకొని బయటకు వస్తున్న దృశ్యాలు కనిపించాయి. అక్కడ జరిగిన ఓ మ్యూజికల్ షోకు వీరు హాజరైనట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కేటీ పెర్రీ 45వ పుట్టినరోజు సందర్భంగా వీరు అక్కడికి వెళ్లినట్టు సమాచారం. ఈ ఏడాది జులైలో ట్రూడో-పెర్రీలు మాంట్రియల్‌లోని ఓ రెస్టారంట్‌లో తొలిసారి కనిపించారు. దీంతో వీరిద్దరూ డేటింగులో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ట్రూడో-కేటీలు దీనిపై ఇప్పటివరకూ స్పందించలేదు. కొద్ది రోజుల క్రితం ఓ ఖరీదైన నౌకపై వీరు అత్యంత సన్నిహితంగా విహరించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దాదాపు దశాబ్దం పాటు కెనడా ప్రధానిగా ఉన్న ట్రూడో ఈ ఏడాది జనవరిలో తన పదవికి రాజీనామా చేశారు. అంతకుముందు 18 ఏళ్ల వివాహ బంధానికి ముగింపు పలికిన ఆయన.. భార్య సోఫీ గ్రెగొరీతో 2023 ఆగస్టులో విడిపోయారు. వీరికి ముగ్గురు పిల్లలు. ఇక 13సార్లు గ్రామీ అవార్డుకు నామినేట్ అయిన పాప్ స్టార్ కేటీ పెర్రీ వ్యక్తిగత జీవితం కూడా ఇటీవల వార్తల్లో నిలిచింది. నటుడు ఓర్లాండో బూమ్‌తో ఏడేళ్లుగా కలిసి ఉన్న ఆమె.. ఈ ఏడాది జూన్‌లో అతడితో విడిపోయింది.

# మ్యూజియంలో చౌర్యం కేసులో ఇద్దరు అనుమానితుల అరెస్ట్



ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత లౌవ్రే మ్యూజియంలో ఇటీవల భారీ చోరీ జరిగిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేస్తున్న అక్కడి అధికారులు ఇద్దరు అనుమానితులను అరెస్టు చేసినట్టు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. పారిస్ చార్లెస్ డి గలే విమానాశ్రయంలో శనివారం రాత్రి ఓ అనుమానితుడు అల్జీరియాకు వెళ్లే విమానం ఎక్కబోతుండగా అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపాయి. అనంతరం పారిస్ వీధుల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న మరో వ్యక్తిని అరెస్టు చేసినట్టు సమాచారం. ప్రస్తుతం వారిని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని పారిస్ అధికారులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. అక్టోబరు 19న పారిస్‌లోని లౌవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియంలో ఓవైపు నిర్మాణం జరుగుతుండగా.. అక్కడినుంచి దుండగులు లోపలికి చొరబడ్డారు. అనంతరం సరుకు రవాణా ఎలివేటర్‌లో అపోలో గ్యాలరీలోకి ప్రవేశించారు. నెపోలియన్ కాలంనాటి వస్తువులు, ఆభరణాలున్న గ్యాలరీ అద్దాలను పగలగొట్టి అందులోని తొమ్మిది వస్తువులను దొంగలించారు. ఆభరణాల విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ.895 కోట్లు) ఉంటుందని అధికారులు అంచనా. ఈ చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకునేందుకు దాదాపు 100మందితో కూడిన దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. అయితే చోరీ చేసిన విధానాన్ని బట్టి.. ఇది దొంగల ముఠా పింక్ పాంథర్స్ పనే అయి ఉండొచ్చని పలువురు అధికారులు అనుమానం వ్యక్తం చేశారు.

# అఫ్గాన్ దిగిరాకుంటే.. యుద్ధమే!

**పాక్ రక్షణ మంత్రి ఖవాజా కీలక వ్యాఖ్యలు**



అఫ్గానిస్థాన్, పాకిస్థాన్ సరిహద్దుల్లో ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ రక్షణశాఖ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ కీలక వ్యాఖ్యల చేశారు. అఫ్గాన్ శాంతిని కోరుకుంటుందనే విశ్వాసం ఉందన్నారు. ఒకవేళ ఇస్తాంబుల్‌లో జరుగుతున్న చర్చల్లో ఓ ఒప్పందం కుదరకపోతే బహిరంగ యుద్ధమేనని అన్నారు. ఇటీవల కాల్పుల విరమణకు అంగీకరించిన నేపథ్యంలో పాక్ మంత్రి ఈ విధంగా స్పందించారు. "మాకు ఓ అవకాశం ఉంది. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే వాళ్లతో బహిరంగ యుద్ధం చేస్తాం. కానీ, వాళ్లు శాంతిని కోరకుంటారని విశ్వసిస్తున్నా" అని అఫ్గానిస్థాన్‌ను ఉద్దేశించి పాక్ మంత్రి వ్యాఖ్యానించారు. చర్చలు కొనసాగుతున్న వేళ ఓ మీడియా ఇంటర్వ్యూలో ఈ విధంగా స్పందించారు. ఖతార్, తుర్కియే మధ్యవర్తిత్వంతో దోహా వేదికగా ఇటీవల జరిగిన చర్చల్లో పాక్- అఫ్గాన్లు తాత్కాలిక కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఈ క్రమంలోనే శనివారం ఇస్తాంబుల్‌లో ఇరు దేశాల మధ్య చర్చలు మొదలయ్యాయి. ఆదివారం వరకు ఇవి కొనసాగే అవకాశం ఉంది. నాలుగైదు రోజులుగా ఇరు దేశాల మధ్య ఎటువంటి దాడి ఘటనలు చోటుచేసుకోలేదని, ఇరుపక్షాలు కాల్పుల విరమణకు కట్టుబడి ఉన్నాయని పాక్ మంత్రి ఖవాజా పేర్కొన్నారు.

# 'క్వీన్ మదర్' సిరికిట్ కన్నుమూత



*సంప్రదాయ చేతి వృత్తులు, అడవులను రక్షించేందుకు కృషిచేసిన థాయ్లాండ్ 'క్వీన్' మదర్' సిరికిట్ కిటియాకర (93) శనివారం కన్నుమూశారు. ఈనెల 17నుంచి తీవ్ర అనారోగ్య సమస్యలతో బ్యాంకాక్‌లోని ఆసుపత్రిలో చేరిన ఆమె చికిత్సపొందుతూ మరణించారని ది రాయల్ హౌస్ హెూల్డ్ బ్యూరో ప్రకటించింది. స్వతహాగా ప్రభావవంత మహిళైన సిరికిట్ పుట్టినరోజును థాయ్‌లాండ్ ప్రజలు మాతృదినోత్సవంగా జరుపుకొంటారు. 1932 ఆగస్టు 12న ధనిక కుటుంబంలో సిరికిట్ జన్మించారు. 1950లో ఆమె అప్పటి రాజు భూమీబల్ అదుల్యతేజ్‌ను వివాహమాడారు. వీరికి ప్రస్తుత థాయ్‌లాండ్ రాజు మహా వజిరాలాంగ్కర్న్ సహా నలుగురు సంతానం. గ్రామాలు, మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన రాయల్ డెవలప్మెంట్ ప్రాజెక్టుల్లో కొన్నింటిని సిరికిట్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. వెనుకబడిన, పేద ప్రజల ఆదాయాన్ని పెంచడానికి, అంతరించిపోతున్న చేతి వృత్తులను సంరక్షించడానికి 1976లో 'సపోర్ట్ ఫౌండేషన్'ను ప్రారంభించారు. అంతరించిపోతున్న సముద్ర తాబేళ్లను కాపాడేందుకు వన్యప్రాణుల పెంపక కేంద్రాలు, బహిరంగ జంతు ప్రదర్శన శాలలను ఏర్పాటుచేసిన సిరికిటన్‌ను గ్రీన్ క్వీన్గా పిలుస్తారు.*

# ఫిట్‌నెస్‌కు మరింత బరువు తగ్గనున్న హిట్‌మ్యాన్!

## ◆ సియాట్ అవార్డ్స్ ఫంక్షన్‌లో..

ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసే నాటికి రోహిత్ శర్మపై విపరీ తమైన ట్రోలింగ్ మొదలైంది. అధిక బరువుతో 2027 ప్రపంచకప్ వరకు ఫిట్‌నెస్ ఉంటుందా అని ఫ్యాన్స్ ఆందోళన చెందారు. చివరి సారిగా రోహిత్ శర్మను గ్రౌండ్‌లో చూసింది 2025 ఐపీఎల్‌లో. కట్ చేస్తే.. సూపర్ స్లిమ్ అయి ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ముందు సియాట్ అవార్డ్స్ ఫంక్షన్‌కు హాజరైన హిట్‌మ్యాన్‌ను చూసి అందరూ అవాక్కయ్యారు. జెర్సీ నంబర్ 45లో 'టార్గెట్ 2027' లోడింగ్.. అంటూ నెట్టింట ఫ్యాన్స్ హడావిడి చేశారు. అయితే తాజాగా రోహిత్ ఫిట్‌నెస్‌పై అతడి చిరకాల మిత్రుడు అభిషేక్ నాయర్ స్పందించాడు.

'రోహిత్ వెయిట్‌లాస్ జర్నీ మరింత కాలం కొనసాగుతుంది. గత మూడు నెలల్లో అతడు 11 కిలోల బరువు తగ్గాడు. రోహిత్ ఫ్లైట్‌లో భారత్ తిరిగి వచ్చే సమయంలో విశ్రాంతి తీసుకుంటాడు. ఇష్టమైన ఆహారాన్ని వదిలేశాడు. దాని ఫలితాలు ఈ సిరీస్‌లో కనిపించాయి. సౌతాఫ్రికాతో సిరీస్‌కు మరో నెల రోజుల సమయం ఉంది. నాటి కల్లా మరింత బరువు తగ్గి కనిపించినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు' అని అభిషేక్ నాయర్ సిడ్నీ మ్యాచ్ సమయంలో




బ్రాడ్‌కాస్టర్ వద్ద వ్యాఖ్యానించాడు.

**నాయర్ ఉన్నాడుగా...**

రోహిత్ బరువు తగ్గడానికి ముఖ్య కారణం టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్. రోహిత్‌కు జిమ్‌లో నిత్యం సాయం చేశాడు. అత్యధిక రిపిటేషన్లతో బాడీబిల్డర్ స్థాయిలో రోహిత్ చమటోడుస్తున్నాడని నాయర్ పెర్త్‌లో మ్యాచ్ సందర్భంగా తెలిపా డు. 'అతడి ట్రైనింగ్ చాలా మందిని ఆశ్చర్యపరుస్తుంది. చివరికి టీమిండియా కండీషనింగ్ కోచ్ కూడా నన్ను మందలించేవాడు. రోహిత్ రోజుకు శరీరంలోని ప్రతి భాగం కోసం 700-800 రిపిటేషన్లు చేసేవాడు. అది దాదాపు గంటన్నర సెషన్. ఇది తేలికపాటి బరువులతో జరిగేది. దీంతోపాటు ప్రతి సెషన్‌లో 15-20 నిమిషాలు క్రాస్ ఫిట్ ట్రైనింగ్ చేసి ముగించే వాళ్లం. వారంలో ఆరు రోజులపాటు ఇలా మూడు నెలలు శిక్షణ జరిగింది.

అంతేనా.. తనకిష్టమైన వడపావ్‌ను తినడం మానేశాడు. ఆహారపు అలవాట్లను నియంత్రించుకున్నాడు. మూడు గంటలు జిమ్‌లో పడిన శ్రమ ఫలించాలంటే ఆ తర్వాత ఉన్న 21 గంటలు నియంత్రించుకోవడం చాలా అవసరం. తొలి ఎనిమిది వారాలు చాలా కఠినమైన శిక్షణ జరిగింది. ఒకానొక దశలో ఫిట్‌గా ఉండే కంటే చురుకైన క్రికెటర్‌గా ఉండటానికి రోహిత్ ఇష్టపడ్డాడు. ఆ తర్వాత వస్తున్న ఫలితాలకు అనుగుణంగా శిక్షణలో మార్పులు చేశాం. తొలిసారి ప్రాక్టీస్‌కు వెళ్లినప్పుడు.. ఓ డిఫెన్స్ షాట్ ఆడి నాన్ స్ట్రైకర్ వైపు పరిగెత్తాడు. వెంటనే 'నేను గాల్లో ఎగురుతున్నాను' అని గట్టిగా అరిచి చెప్పాడు. చాలా కాలం తర్వాత రోహిత్ తేలిగ్గా ఫీల్ అయ్యాడు. 2011లో రోహిత్ లావుగా ఉన్న ఫొటో ఒకటి సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. అప్పుడు కూడా రోహిత్ చాలా బరువు తగ్గి ఇలాంటి ఫిట్‌నెస్ సాధించాడు. ఇటీవల ఐపీఎల్ తర్వాత కూడా అలాంటి ఫొటో ఒకటి ప్రచారంలోకి వచ్చింది. దీంతో రోహిత్ ఫిట్‌నెస్‌పై చర్చ మొదలైంది. బరువు తగ్గాలని నిర్ణయించుకున్నాడు.. ఆచరణలో పెట్టాడు.. బరువు తగ్గి ఫిట్‌నెస్ నిరూపించుకున్నాడు. ఇప్పుడు 2027 వరకు రోహిత్ క్రికెట్ కెరీర్ ఉన్నట్లే' అని అభిషేక్ నాయర్ వెల్లడించాడు.

## సిడ్నీకి హిట్‌మ్యాన్ గుడ్ బై..!

టీమిండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ ఆస్ట్రేలియాకు గుడ్ బై చెప్పాడు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన సిడ్నీకి వీడ్కోలు పలికాడు. దీనికి సంబంధించిన ఫొటోను హిట్‌మ్యాన్ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశాడు. 'చివరిసారిగా సిడ్నీ నగరానికి వీడ్కోలు పలుకుతున్నాను' అంటూ క్యాప్షన్‌తో గుడ్ బై చెబుతున్న ఫొటోను షేర్ చేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ఆల్‌టైమ్ గ్రేట్.. సిడ్నీ కింగ్.. అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సిడ్నీ గ్రౌండ్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 13 ఇన్నింగ్స్‌లు ఆడిన రోహిత్ శర్మ.. ఆరు అర్ధ శతకాలు, రెండు శతకాలు సహా 752 పరుగులు చేశాడు. సిడ్నీ మైదానంలో హిట్‌మ్యాన్ 64 ఫోర్లు, 24 సిక్స్‌లు బాదాడు.

## ఆస్ట్రేలియాతో తొలి టీ20 ఆడే భారత జట్టు ఇదే!

ఆస్ట్రేలియా టూర్‌లో మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో కోల్పోయిన టీమిండియా..మరో ఆసక్తికర సిరీస్‌కు సిద్ధమైంది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా ఆసీస్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. వన్డే సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని భారత జట్టు వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి.. ఆఖరి మ్యాచ్‌లో అద్భుత విజయాన్ని సంగతి తెలిసిందే. ఇక టీ20 సిరీస్‌లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యంగ్ ప్లేయర్లతో కూడిన టీమిండియా జట్టు బరిలోకి దిగనుంది. వన్డే జట్టులో ఆడిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ స్వదేశ పయనం కానున్నారు. టీ20 స్పెషలిస్టులు అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, జితేష్ శర్మ, వరుణ్ చక్రవర్తి, బుమ్రా రీఎంట్రీ ఇవ్వనున్నారు. తొలి టీ20లో బరిలోకి దిగే భారత జట్టుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశనే ఎదురయ్యే ఛాన్సులు కనిపిస్తు న్నాయి. టీమిండియా ఇద్దరు స్పెషలిస్ట్ పేసర్లతో పాటు ఓ పేస్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుందని సమాచారం. అలానే స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని ఆడించనుంది. నితీష్ కుమార్ రెడ్డి ఫిట్ అయితే అతనికి అవకాశం దక్కనుంది. తొడ కండరాల గాయంతో అతను సిడ్నీలో జరిగిన వన్డేకు దూరమైన సంగతి తెలిసిందే. ఒకవేళ నితీష్ దూరమైతే అతని స్థానంలో రింకూ సింగ్ లేదా వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగే అవకాశం ఉంది. పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ బరిలోకి ఉండటంతో హర్షిత్ రాణా ఆడటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాటింగ్ డెప్త్‌కు ప్రాధాన్యత ఇస్తే వరుణ్ చక్రవర్తి స్థానంలో కూడా వాషింగ్టన్ సుందర్ ఆడే అవకాశం ఉన్నట్లు కనిపిస్తుంది.

తొలి టీ20 ఆడే భారత తుది జట్టు(అంచనా):

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, శివమ్ దూబే, నితీష్ కుమార్ రెడ్డి/రింకూ సింగ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి/కుల్దీప్ యాదవ్/వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్



## బంగ్లా, ఇండియా మ్యాచ్ రద్దు

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న ఆఖరి లీగ్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. వరుసగా 8 వన్డేల తర్వాత టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌ను 27 ఓవర్లకు కుదించారు. వర్షం కారణంగా 35 నిమి షాలు ఆలస్యమైంది. 3.25 గంటలకు మ్యాచ్ మొదలు కావాల్సి ఉండగా ఇంతలోనే మళ్లీ వర్షం మొదలైంది. దీంతో మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. బంగ్లాదేశ్ 27 ఓవర్లకు 119 పరుగులు చేసి తొమ్మిది వికెట్లు కోల్పోయింది. 120 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా వికెట్ కోల్పోకుండా 57 పరుగులు చేసిన క్రమంలో వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోవడంతో రద్దు చేశారు. కాగా ఈ మ్యాచ్‌లో





వికెట్ కీపర్ ఉమా ఛెత్రి భారత్ తరఫున అరంగేట్రం చేస్తోంది. ఆమె స్మృతి మంధాన చేతుల మీదుగా క్యాప్ అందుకుంది. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో గాయపడిన కీపర్ రిచా ఘోష్‌కు విశ్రాంతి ఇవ్వడంతో 23 ఏళ్ల ఉమాకు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. మరోవైపు క్రాంతి గౌడ్, స్నేహ్ రాణాకు కూడా రెస్ట్ ఇచ్చారు. వారి స్థానాల్లో రాధా యాదవ్, అమన్ జ్యోత్ కౌర్ తుది జట్టులోకి వచ్చారు.

## కరుణ్‌నాయర్..జట్టులోకి వస్తారా?

టీమిండియా వెటరన్ ప్లేయర్ కరుణ్ నాయర్ రంజీ ట్రోఫీలో సెంచరీతో దుమ్ము లేపుతున్నాడు. భారత జటులో చోటు కోల్పోయిన కరుణ్.. ప్రస్తుతం రంజీలో కర్ణాటకకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ క్రమంలో శిమొగా వేదికగా గోవాతో జరుగుతున్న మ్యాచ్‌లో నాయర్ శతక్కొట్టాడు. 65 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కర్ణాటకను నాయర్ తన సెంచరీతో ఆదుకున్నాడు. తొలుత అభినవ్ మనోహర్‌తో భాగస్వామ్యం నెలకొల్పిన కరుణ్.. తర్వాత శ్రేయస్ గోపాల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కరుణ్ నాయర్ ప్రస్తుతం 129 పరుగులతో తన బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. అంతకుముందు సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో కూడా హాఫ్ సెంచరీ చేసి సత్తా చాటాడు. కాగా ఈ మ్యాచ్ విషయాని కొస్తే.. తొలి



ఇన్నింగ్స్‌లో 95 ఓవర్లు ముగిసే సమయానికి కర్ణాటక 7 వికెట్ల నష్టానికి 302 పరుగులు చేసింది.

**నాయర్ జట్టులోకి తిరిగొస్తాడా?**

దాదాపు ఎనిమిదేళ్ల విరామం తర్వాత జట్టులోకి వచ్చిన కరుణ్ నాయర్.. ఇంగ్లండ్ గడ్డపై తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఆ సిరీస్‌లో నాలుగు టెస్టులు ఆడి కేవలం 205 పరుగుల మాత్రమే చేసి నిరాశపర్చాడు. భారత బ్యాటర్లు సెంచరీల మోత మోగించిన చోట.. నాయర్ కనీసం ఒక్కసారి కూడా మూడంకెల స్కోర్ సాధించ కపోవడం సెలక్టర్లను తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌కు కరుణ్ నాయర్‌ను జట్టు నుంచి తప్పించారు. అతడి స్థానంలో దేవదత్ పడిక్కల్‌కు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మళ్లీ తన ఫామ్‌ను తిరిగి అందుకోవడంతో నాయర్‌ను సౌతాఫ్రికా సిరీస్‌కు ఎంపిక చేస్తారేమో చూడాల్సి ఉంది.

## కేకేఆర్ ప్రధాన కోచ్‌గా అభిషేక్ నాయర్!

గత ఐపీఎల్‌లో ఘోర ప్రదర్శన అనంతరం ప్రధాన కోచ్‌గా ఉన్న చంద్రకాంత్ పండిత్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ తప్పించి విషయం తెలిసిందే. అయితే తాజాగా కేకేఆర్‌కు కొత్త ప్రధాన కోచ్...ఎంపిక చేసే పనిలో పడింది. ఐపీఎల్ 2026 హంగులు త్వరలోనే మొదలు కానున్న నేపథ్యంలో డిసెంబర్‌లో మినీ వేలం ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత ఐపీఎల్‌లో ఘోర ప్రదర్శన అనంతరం ప్రధాన కోచ్‌గా ఉన్న చంద్రకాంత్ పండిత్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ తప్పించిన విషయం తెలిసిందే. అయితే తాజాగా కేకేఆర్‌కు కొత్త ప్రధాన కోచ్ వస్తున్నట్లు తెలుస్తోంది. చంద్రకాంత్ పండిత్ స్థానంలో మాజీ క్రికెటర్ అభిషేక్ నాయర్‌కు అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. అధికారికంగా ప్రకటించడమే తరువాయి. గతంలో అభిషేక్ నాయర్ భారత క్రికెట్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గానూ బాధ్యతలు నిర్వర్తించాడు. కోల్‌కతా ఫ్రాంచైజీతో అభిషేక్ నాయర్‌కు ఎంతో అనుబంధం ఉంది. ఈ జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గా పనిచేసిన సమయంలో ఆటగాళ్ల ఫామ్‌పై దృష్టి సారించి సత్ఫలితాలు సాధించాడు. ఇక ప్లేయర్ల ఫిట్‌నెస్ విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తాడు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ రోహిత్ శర్మ. అభిషేక్ నాయర్ పర్యవేక్షణలోనే రోహిత్ నాజూగ్గా తయారై ఆసీస్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే.

# ఆ ఫీట్.. రిపీటవ్వుతుందా?

చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'. 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ కానుంది. ఈ సినిమాను పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా అనిల్ రావిపూడి తనదైన స్టయిల్‌లో రూపొందిస్తున్నాడు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వసూళ్లు రాబడుతుందా? అనే ఆసక్తి అప్పుడే అభిమానుల్లో నెలకొంది. 2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. దీంతో ఇప్పుడు చిరు కూడా రూ.300 కోట్ల గ్రాస్ ఫీట్ సాధిస్తారా..? అనే చర్చ సినీ సర్కిల్స్‌లో వినిపిస్తోంది. నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు.




# దక్షిణాది చిత్రాలకు గుడ్ డేస్



సీనియర్ హీరోయిన్ ప్రియమణికి 'ఫ్యామిలీ మెన్' వెబ్ సిరీస్, నారప్ప చిత్రం తర్వాత మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. ఆ తర్వాత వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా ఉంది. ఈ ఏడాది ప్రారంభంలో 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' సినిమాతో కూడా మంచి విజయాన్ని అందుకుంది. కాగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రియమణి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ప్రియమణి మాట్లాడుతూ.. 'ప్రస్తుతం ప్రేక్షకులు దక్షిణాది చిత్రాలకు చాలా ప్రాధాన్యత ఇవ్వడం నాకు చాలా సంతోషాన్ని ఇస్తోంది. ప్రాంతీయ భాషలలో తీసిన సినిమాలను కూడా బాగా ఆదరిస్తున్నారు' అని ప్రియమణి చెప్పుకొచ్చింది.

'నిజానికి ఇంతక ముందు ఇలా ఉండేది కాదు. ప్రస్తుతం సాంకేతిక నిపుణులు, దర్శకుల గురించి కూడా గొప్పగా మాట్లాడుకుంటున్నారు. అలాగే, ఓటీటీల విషయానికి వస్తే.. విభిన్న పాత్రల్లో నటిస్తూ.. మన ప్రతిభను నిరూపించుకోవడానికి దొరికిన ఒక అద్భుతమైన వేదిక ఓటీటీ' అని ప్రియమణి చెప్పుకొచ్చింది. జాతీయ ఉత్తమ నటి అవార్డ్ పొందినా ప్రియమణికి గతంలో రావాల్సిన స్థాయిలో గుర్తింపు రాలేదు. దాంతో, ఆమె హీరోయిన్‌గా ఎక్కువ కాలం సినిమాలు చేయలేకపోయింది.

# నవంబర్‌లో ట్రాక్‌పైకి స్పిరిట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా సెన్సేషనల్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగ కాంబినేషన్‌లో రూపుదిద్దుకోనున్న భారీ చిత్రం స్పిరిట్. ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న సినిమా అనౌన్స్ చేసే మూడేళ్లు దాటింది. అయినప్పటికీ హైప్ అలానే ఉంది. అయితే ఫైనల్‌గా ఈ సినిమా షూట్‌పై సాలిడ్ న్యూస్ వినిపిస్తోంది. దీని ప్రకారం స్పిరిట్ ఈ నవంబర్ మొదటి వారంలోనే పట్టాలెక్కే విధంగా సిద్ధమైనట్టు తెలుస్తోంది. కొన్ని కీలక సన్నివేశాలు వరకు మొదటి షెడ్యూల్‌లో మేకర్స్ తెరకెక్కించేస్తారని ఇప్పుడు తెలుస్తోంది. సో మొత్తానికి స్పిరిట్ ఫ్యాన్స్‌కి ఇది గుడ్ న్యూస్. ఇక ఈ సినిమాకి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం సమకూరుస్తున్నారు. అలాగే భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# శర్వాతో శ్రీను వైట్ల?



దర్శకుడు శ్రీను వైట్ల –హీరో శర్వానంద్ కాంబినేషన్‌లో సినిమా రాబోతుందన్న వార్తలు వస్తున్నాయి. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' యావరేజ్‌గా నిలిచింది. దీంతో ఎలాగైనా మళ్లీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల తెగ కష్టపడుతున్నాడట. ఈ క్రమంలోనే మొదట నితిన్‌కి కథ చెప్పాడు. నితిన్ కూడా శ్రీను వైట్లతో సినిమా చేయడానికి మొదట ఇంట్రెస్ట్ చూపించాడు. తర్వాత కొన్ని కారణాలవల్ల నితిన్ ప్లేస్‌లోకి ఇప్పుడు శర్వానంద్ వచ్చాడు. శర్వానంద్ కూడా శ్రీనువైట్లతో సినిమా చేయాలనుకుంటున్నాడు. ఈ క్రమంలోనే తాజాగా శ్రీనువైట్ల, శర్వానంద్‌కి ఒక కథ చెప్పాడని.. శర్వానంద్‌కి కథ నచ్చిందని.. ఈ ఏడాది చివర్లో వీరిద్దరి కలయికలో సినిమా మొదలు కానుందన్న టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మరో సీనియర్ హీరో కూడా కనిపిస్తాడని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

# ఓటీటీలోనూ టాప్ రెస్పాన్స్



పవన్ కళ్యాణ్ హీరోగా ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఓజి –గత నెల థియేటర్లులో విధ్వంసం సృష్టిస్తే.. ఇప్పుడు ఓటీటీలోనూ దుమ్ము లేపుతుంది. ఇటీవల నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చిన ఈ సినిమా ఊహించని రెస్పాన్స్ కొల్లగొడుతోంది. తెలుగు ఆడియెన్స్, తమిళ్ వరకు ఈ సినిమాకి, పలు సీన్స్, ఎలివేషన్స్, మ్యూజిక్‌కి మంచి రీచ్ ఉంటుందని చాలామంది భావించారు. కానీ అంతకుమించే ఓజి అదరగొడుతుందట. మలయాళం, హిందీ ఆడియెన్స్‌లోనూ ఈ సినిమా సాలిడ్ రెస్పాన్స్‌ని అందుకుంది. ఓటీటీలోకి వచ్చాక సైతం ఊహించిన దానికంటే ఎక్కువ రెస్పాన్స్‌ని సినిమా అందుకుంటుందని చెబుతున్నారు.

# డ్రాగన్ కోసం బాలీవుడ్ హీరో..

ప్రశాంత్ నీల్ –ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా ఈ సినిమా సెకండ్ హాఫ్‌లో ఓ స్పెషల్ ఎపిసోడ్ ఉందట. ఈ ఎపిసోడ్ కోసం ప్రశాంత్ నీల్ ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ రోల్ కోసం బాలీవుడ్ హీరోని ఎంపిక చేయాలని ప్రశాంత్ నీల్ ప్లాన్ చేస్తున్నాడట. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రస్తుతం కొత్త షెడ్యూల్ కోసం మేకర్స్ ఫిల్మ్ సిటీలో భారీ సెట్స్ వేస్తున్నారు. కాగా 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్‌లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందన్న అంచనాలున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ కలిసి సినిమాని నిర్మిస్తున్నాయి. సినిమాకు రవి బస్రూర్ సంగీతం సమకూరుస్తున్నారు.



# డాన్ స్టోరీతోనే అట్లీ ప్రాజెక్టు?



అల్లు అర్జున్, అట్లీ' సినిమా సినిమాకు సంబంధించి క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఇప్పటివరకూ బన్నీనుంచి వచ్చిన అన్ని చిత్రాల కంటే.. ఈ సినిమా భిన్నంగా ఉండబోతుందని.. ఈ సినిమా అల్లు అర్జున్ కెరీర్‌లో గర్వకారణంగా ఉంటుందని చిత్రయూనిట్ చెబుతుంది. ముఖ్యంగా సెకండ్ హాఫ్‌లో వచ్చే ఫ్లాష్‌బ్యాక్‌లో అల్లు అర్జున్ లుక్ అండ్ యాక్షన్ ది బెస్ట్ అంటూ చెబుతున్నారు. కాగా ఈ సినిమాలో దీపికా పదుకొనె హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక బన్నీ కోసం అట్లీ ఓ పవర్ ఫుల్ స్క్రిప్ట్‌ను పూర్తి చేశాడని తెలుస్తోంది. కాగా మాఫియా బ్యాక్ డ్రాప్‌లో ఓ డాన్‌చుట్టూ కథా నేపథ్యం సాగుతుందట. సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. అలాగే, ఈ సినిమా కోసం అట్లీ ప్రత్యేకంగా గెస్ట్ రోల్స్‌ను డిజైన్ చేస్తున్నాడట. మరి ఆ గెస్ట్ రోల్స్ కోసం అట్లీ ఎవర్ని అప్రోచ్ అవుతాడో చూడాలి.

# వైరల్ అవుతున్న పా.రంజిత్ కామెంట్స్

తాను నిర్మించిన 'బైసన్' మూవీ సక్సెస్ మీట్‌లో దర్శకుడు పా.రంజిత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. ఈ డైరెక్టర్ కామెంట్లపై సోషల్ మీడియాలో సినీ ప్రియులు స్పందిస్తున్నారు. కొందరు ఆయనను సపోర్ట్ చేస్తుంటే. మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ఇంతకీ పా.రంజిత్ ఏం మాట్లాడారంటే..? "కాంతార'లాంటి సినిమాలు భారీ విజయాన్ని అందుకున్నప్పుడు.. కొందరు కోలీవుడ్ ఫ్యాన్స్ ముగ్గురు తమిళ దర్శకులను తక్కువ చేసి మాట్లాడుతూ ఉంటారు. మేమే తమిళ చిత్ర పరిశ్రమను చెడగొట్టామని విమర్శిస్తుంటారు. గత రెండేళ్లలో 600కి పైగా సినిమాలు విడుదలయ్యాయి. ఎంతమంది తమిళ సినిమాస్థాయిని మరింత పెంచగలిగారు?" అని ప్రశ్నించారు. రజనీకాంత్ హీరోగా తాను తెరకెక్కించిన 'కబాలి' మూవీపై వచ్చిన ట్రోల్స్‌పైనా రంజిత్ రియాక్ట్ అయ్యారు. "విడుదలకు ముందే 'కబాలి' రూ.100 కోట్ల ప్రాఫిట్ ఇచ్చింది. స్క్రీన్‌ప్లేలో సమస్యలున్నాయి. నేను దానిని అంగీకరిస్తా" అని అన్నారు. విక్రమ్ తనయుడు ధ్రువ్ హీరోగా మారి సెల్వరాజ్ తెరకెక్కించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా మూవీ 'బైసన్'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్. రజీషా విజయన్, పశుపతి కీలక పాత్రలు పోషించారు. అర్జున అవార్డు అందుకున్న ఓ కబడ్డీ ప్లేయర్ జీవితం ఆధారంగా రూపొందిన సినిమా తెలుగులోనూ విడుదలై ప్రేక్షకాదరణ పొందింది.

